విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 50 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-

# ప్రజాపాలనను ప్రజలతోనే పంచుకుంటున్నాం







-దానికోసం ప్రాణత్యాగాలకైనా సిద్ధపడే జాతి తెలంగాణ
-రైతాంగ సాయుధ పోరాటం సువర్ణాక్షర లిఖితం
-రాచరికానికి గోరీకట్టిన రోజు
-తప్పుల్ని సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం
-తెలంగాణ రైజింగ్- 2047 లక్ష్యం
- ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

హైదరాబాద్
ప్రపంచ ఉద్యమాల్లోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చెప్పారు. 'స్వేచ్ఛ' తెలంగాణ ప్రజల జీవన విధానమనీ, ఆ స్వేచ్ఛా సాధన కోసం ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనదని అన్నారు. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వ సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఘన నివాళి అర్పిస్తున్నామని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తొలుత గన్‌పార్కులోని తెలంగాణ అమరవీరుల స్థూపానికి సీఎం రేవంత్‌రెడ్డి నివాళి అర్పించారు. అనంతరం పబ్లిక్‌గార్డెన్‌లో జరిగిన సభలో సాయుధ బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 రాచరికానికి గోరీ కట్టి, తెలంగాణ ప్రజాస్వామ్య చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభదినమన్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని చెప్పారు. నిజాం నియంతృత్వంపై సామాన్యుడు సాయుధ పోరాటంతో సాధించుకున్న విజయం వల్లే ఇప్పుడు మనం ప్రజాస్వామ్యాన్ని అనుభవిస్తున్నామని వివరించారు. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేండ్లలో చూశామన్నారు. ఆనాటి సాయుధ పోరాట స్ఫూర్తితోనే నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నామన్నారు. అందుకే డిసెంబర్ 7, 2023 కూడా భవిష్యత్ తరాలకు గుర్తుండి పోతుందని చెప్పారు.

**ప్రజా ఆకాంక్షల మేరకే పాలన**

అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తమ పాలనలో తావు లేదని సీఎం స్పష్టం చేశారు. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నామనీ, ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. తప్పులుంటే సరిదిద్దుకుని పేదల ముఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగరాస్తూ ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ఏడు దశాబ్ధాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే తమ ప్రభుత్వ ప్రధాన అజెండా అని నొక్కి చెప్పారు. అభివద్ధిలోనే కాదు.. స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్‌గా ఉంటుందన్నారు.

**విద్య వజ్రాయుధం**

విద్యే మన విజయానికి వజ్రాయుధం అనీ, ఆ లక్ష్యంతోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళు, స్పోర్ట్స్, స్కిల్ యూనివర్సిటీలు వంటి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. విద్యపై పెట్టే ఖర్చును భవిష్యత్తు తెలంగాణకు పెట్టుబడిగా భావిస్తున్నామని తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి తెలంగాణ వీర వనితలు పోరాటంలో ముందుడి నాయకత్వ పటిమను చాటారనీ, వారి స్ఫూర్తితో తెలంగాణలోని కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. మహిళలతో ఏర్పాటు చేసిన మార్టులు, పెట్రోల్ బంకులు లాభాల్లో నడుస్తున్నాయన్నారు. హరిత విప్లవం నుంచి ఉచిత విద్యుత్ వరకు, రుణమాఫీ నుంచి రైతు భరోసా వరకు రైతుల కోసం రూపొందించిన సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు కొత్త చరిత్రను సృష్టిస్తున్నాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయలేని విధంగా తెలంగాణలో 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణలను మాఫీ చేశామన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేసి పెట్టుబడికి భరోసా ఇచ్చామని గుర్తుచేశారు. సన్నాలకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నామనీ, రైతుల నుంచి చివరి గింజవరకు ధాన్యాన్ని కొన్నామని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్ కోసం 29 లక్షల వ్యవసాయ మోటార్లకుగానూ రూ.16,691 కోట్ల సబ్సిడీని చెల్లిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది 280 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే వివాదాలకు ఆస్కారం లేకుండా సుమారు 60 వేల ఉద్యోగాల భర్తీ చేశామన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు సహా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రస్తావించారు. 2027 డిసెంబర్ 9 నాటికి ఎస్ఎల్‌బీసీ పూర్తిచేస్తామని చెప్పారు. 2035 నాటికి తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**మోడీకి సీఎం రేవంత్ జన్మదిన శుభాకాంక్షలు**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎక్స్ వేదికగా సీఎం ట్వీట్ చేశారు. మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షుతో దేవుడు ఆశీర్వదించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 50 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-

## ఈవీఎంపై ఇక అభ్యర్థుల ఫోటోలు

- వెల్లడించిన కేంద్ర ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ,**
ఈవీఎం మిషన్ పై గుర్తులే కాకుండా అభ్యరథుల షోటోలు కూడా ఉండేలా చర్యలు చేపడతామని ఇసి తెలిపింది. ఓటర్లు కన్ఫ్యూజ్ అవుతూ కొన్ని సార్లు ఒకరికి వేయాల్సిన ఓటు- మరొక అభ్యర్థికి వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇకనుంచి ఆ కన్ఫ్యూజన్ కు తావు లేకుండా మరింత క్లారిటీగా ఈవీఎం మిషన్లను తయారు చేస్తున్నట్లు- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఓటర్ ఫ్రెండ్లీగా ఉండేలా ఈవీఎంలను తయారు చేస్తున్నట్లు- ఈసీ బుధవారం ప్రకటించింది. బ్యాలెట్ పేపర్ మరింత పెద్దదిగా ప్రింట్ చేయడంతో పాటు- అభ్యర్థుల కలర్ ఫోటోను కూడా ముద్రించనున్నట్లు- పేర్కొంది. ఈ మార్పులను బీహార్ ఎన్నికల

-మిగతా 3 లో




## పాక్ అణుబెదరింపులకు లొంగేది లేదు

- పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి
- ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం
- మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ



**భోపాల్,**
నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. దేశ

-మిగతా 3 లో



## పంట వ్యర్థాలను తగులబెడుతూ పర్యావరణ విధ్వంసమా

- కొందరినైనా జైలుకు తరలిస్తే బుద్ధి వచ్చేలా లేదు
- సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,**
పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై తాజాగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇందుకు పాల్పడుతున్న కొంతమందినైనా జైలుకు పంపితేనే మిగితా వారికి గట్టి సందేశం ఇచ్చినట్టవుతుందని వ్యాఖ్యానించింది. రైతులు మనకు అన్నం పెడుతున్నారని, అయితే దాని అర్థం పర్యావరణాన్ని పాడు చేస్తుంటే సైలెంట్‌గా చూస్తూ ఉండమని కాదని సీజేఐ బీఆర్ గవాయ్ అన్నారు. పంట వ్యర్థాలను తగులబెట్టకుండా రైతులకు సబ్సిడీలు, వివిధ పరికరాలు అందిస్తున్నట్టు కోర్టుకు

-మిగతా 3 లో



## సరైన సమయంలో కెసిఆర్ జనంలోకి వస్తారు

- జనం కూడా కెసిఆర్ రాక కోసం చూస్తున్నారు
- రీజిలన్ రింగ్ రోడ్డులో అలైన్ మార్పు కుంభకోణం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,**
జనంలోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసని, సరైన సమయంలో ప్రజల్లోకి వస్తారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజలు కూడా కెసిఆర్ రాకకోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం ఏడు సర్వేలు చేయించాం. ఆ సర్వేలన్నింటిల్లోనూ భారత రాష్ట్ర సమితి గెలుస్తుందని తేలింది. కాంగ్రెస్ చేపట్టిన మూడు సర్వేల్లోనూ మేమే గెలుస్తామని వచ్చింది. ట్రిపుల్ ఆర్ విషయంలో భారీ కుంభకోణం జరుగుతోంది. సీఎం బంధువుల కోసం దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారుస్తున్నారు. ఈ కుంభకోణంపై త్వరలో అన్ని వివరాలు బయటపెడతా

-మిగతా 3 లో

# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

### సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది

- దాని స్ఫూర్తి ఆధారంగానే తెలంగాణ పోరాటం
- బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా పాలన
- విద్యారంగంలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నాం
- విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యానికి పెద్దపీట వేస్తున్నాం
- సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్న రైతు సంక్షేమ పథకాలు
- డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు
- పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహణ..ఫలితాల వెల్లడి
- సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం
- కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి
- అమరుల స్థూపం వద్ద ఘనంగా నివాళి

**హైదరాబాద్,**
ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు

-మిగతా 3 లో










## ఓటర్ల జాబితా ప్రక్షాళలను స్వాగతిస్తున్నాం

- చొరబాటుదారులను కాపాడే యత్నంలో రాహుల్
- మండిపడ్డ కేంద్రహోంమంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, )**
ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం 'ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియకు భాజపా మద్దతిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో స్థానిక ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. చొరబాటుదారులను

-మిగతా 3 లో



## ఆరోగ్యశ్రీని నిలిపి వేయడం తగదు

- గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడే ఎందుకు
- పేదలకు వైద్యం ఆపడం సరికాదు
- ప్రైవేట్ ఆస్పత్రులకు మంత్రులు దామోదర,పొన్నం సూచన

**హైదరాబాద్,**
రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను యథాతథంగా కొనసాగించాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్‌ను తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కోరారు. గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడు ఎందుకు చేయాల్సి వస్తోందని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో నెలకు రూ.50కోట్లు కూడా రిలీజ్ అవ్వలేదు. మేం రూ.100 కోట్లు- ఇచ్చేందుకు అంగీకారం తెలిపాం. ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో లేకపోవడంతో మేం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు- చేసుకుంటున్నాం. ప్రజలకు ఆరోగ్య సేవలో ఎలాంటి అంతరాయం కలగదని దామోదర రాజనర్సింహ

-మిగతా 3 లో

## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

### తెలంగాణ రాజ్యసాధన పార్టీగా నామకరణం




**హైదరాబాద్,**
తెలంగాణలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కొత్త రాజకీయ పార్టీని పెట్టారు. తన పార్టీకి తెలంగాణ రాజ్యసాధన పార్టీగానామకరణం చేశారు. ఈ మేరకు బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కొత్త రాజకీయ పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించారు. తీన్మార్ మల్లన్న పార్టీ జెండాను రెండు రంగులతో ప్రత్యేకంగా రూపొందించారు.

-మిగతా 3 లో

## ఆర్టీసీలో 1,743 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

1000 డ్రైవర్లు, 743 శ్రామిక్ పోస్టులు




3 లో

# నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్

### దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం

- భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం
- తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్

**హైదరాబాద్,**
నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం



భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని

3 లో
-మిగతా 3 లో

## 140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జిఎస్టీ



- జిఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతికి ఊరట
- ముఖ్యంగా వ్యవసాయరంగంపై భారీ ఓదార్పు
- ఉప్పులు, పప్పులు,సబ్బులవంటి నిత్యావసరాల ధరలు తగ్గుదల
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

**విశాఖపట్నం**
దేశంలోని 140 కోట్ల మందికి వర్తించే విధంగా జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖపట్నంలోని మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. ప్రధానంగా వ్యవసాయరంగానికి ఎంతో మేలు చేకూర నుందని

-మిగతా 3లో

# మోదీపై మరో బయోపిక్..
# ప్రధాని పాత్రలో ఉన్ని ముకుందన్




**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

మలయాళం సినీ నటుడు ఉన్ని ముకుందన్.. ప్రధాని మోదీ పాత్రను పోషించనున్నారు. మోదీపై తీస్తున్న బయోపిక్ లో అతను ఆ రోల్ ప్లే చేయనున్నారు. అన్ని భారతీయ భాషల్లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు. ఈ ఫిల్మ్‌కు మా వందే అని టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ పేజీల్లో పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ప్రఖ్యాత ఫిల్మ్‌మేకర్ క్రాంతి కుమార్ సీహెచ్ ఈ సినిమాను డైరెక్ట్ చేయనున్నారు.ప్రధాని మోదీ పాత్రలో నటించనున్నానని, ఈ విషయాన్ని పంచుకునేందుకు సంతోషిస్తున్నానని, మా వందే టైటిల్‌తో ఆ ఫిల్మ్ రిలీజ్ కానున్నదని నటుడు ఉన్ని ముకుందన్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ఇవాళ ప్రధాని మోదీ 75వ జన్మదినోత్సవం సంధ్భంగా ఈ ప్రాజెక్టును ప్రకటించారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదని ఆ ఫిల్మ్‌కు ట్యాగ్‌లైన్ ఇచ్చారు.అహ్మాద్‌బాద్‌లోనే పెరిగానని, తన చిన్నతనంలో మోదీని సీఎంగా చూశానని, ఆ తర్వాత 2023 ఏప్రిల్‌లో ఆయన్ను వ్యక్తిగతంగా కలుసుకున్నానని, ఆ సమయంలో మోదీపై తనకు ప్రత్యేక అభిమానం కలిగినట్లు ముకుందన్ తెలిపారు. ఓ నటుడిగా ప్రధాని మోదీ పాత్రను పోషించడం పట్ల సంతోషంగా ఫీలవుతున్నానని, ఇది చాలా ఇన్‌స్పైరింగ్‌గా ఉందన్నారు.ప్రధాని మోదీ రాజకీయ జీవితం అసాధారణంఆగ సాగిందని, అయితే తాము తీయబోయే సినిమాలో మోదీని మరో కోణంలో చూపిస్తామని, తన మాతృమూర్తితో ఉన్న అనుబంధాన్ని ఆ ఫిల్మ్‌లో ఎక్కువగా ఫోకస్ చేయనున్నట్లు నటుడు ఉన్ని ముకుందన్ తెలిపారు. ఎవరి ముందు తలవంచవద్దు అని గుజరాతీలో మోదీ చెప్పేవారని ఆయన గుర్తు చేశారు. ప్రధాన భాషల్లో మా వందే సినిమాను తీస్తామని, ఆ తర్వాత దాన్ని ప్రపంచవ్యాప్తంగా రిలీజ్‌చేయనున్నట్లు ఆయన చెప్పారు. మోదీ బర్త్‌డే సందర్భంగా ఆయనకు విషెస్ తెలిపారు.

# 12 ఏళ్ల బాలిక రేప్ కేసు..
# నిందితుడికి 20 ఏళ్ల జైలుశిక్ష



**సోన్‌భద్ర ప్రజా స్వేచ్ఛ**

ఉత్తరప్రదేశ్ లో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడికి స్థానిక కోర్టు ఇవాళ 20 ఏళ్ల జైలుశిక్ష విధించింది. అత్యాచారం చేసిన తర్వాత ఆ బాలికకు అబార్షన్ పిల్స్ ఇచ్చినట్లు నిందితునిపై ఆరోపణలు ఉన్నాయి. సోన్‌భద్రకు చెందిన అదనపు సెషన్స్ జడ్జి, పోక్సో స్పెషల్ జడ్జి అమిత్ వీర్ సింగ్ ఈ తీర్పును ఇచ్చారు. నిందితుడి రమేశ్‌పై 50 వేల జరిమానా కూడా విధించాడు. 2021లో జుగేల్ ఏరియా నుంచి అమ్మాయిని తీసుకెళ్లిన నిందితుడు ఆమె పెళ్లి చేస్తానని తండ్రికి హామీ ఇచ్చినట్లు గవర్నమెంట్ లాయర్ దినేశ్ ప్రసాద్ అగ్రహరి కోర్టుకు తెలిపారు. బాధిత బాలిక తండ్రికి అయిదుగురు కూతుళ్లు ఉన్నారు. అయితే చిన్న అమ్మాయిని ఆ వ్యక్తి తండ్రికి అప్పగించాడన్నారు. నిందితుడు రమేశ్ ఆ అమ్మాయిపై అత్యాచారానికి పాల్పడ్డాడని, ఆమె ప్రెగ్నెంట్ అయిన తర్వాత .. అబార్షన్ మందులు ఇచ్చినట్లు ప్రాసిక్యూషన్ తన వాదనల్లో పేర్కొన్నది. ఒకవేళ ఈ విషయాన్ని బయటకు చెబితే, చంపేస్తానని బెదిరించినట్లు కూడా తెలుస్తోంది. ఆ అమ్మాయిని చిన్నాన ఇంట్లో విడిచి వెళ్లిన తర్వాత నిందితుడి దుశ్చర్యలు బయటకు వచ్చాయి. అమ్మాయి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2021, మార్చి 17వ తేదీన ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. ఆ తర్వాత ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసులు వాదోపవాదాలు విన్న తర్వాత.. నిందితుడు రమేశ్‌కు 20 ఏళ్ల జైలుశిక్ష, ఫైన్ విధించారు.

# సీజ్‌ఫైర్‌పై భారత్ చెప్పింది నిజమే..


## ట్రంప్‌కు షాకిచ్చిన పాక్



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

తాను మధ్యవర్తిత్వం వహించి భారత్–పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని ఆపానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత కొంత కాలంగా ప్రచారం చేసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ట్రంప్ ప్రచారంపై భారత్ ఎప్పటికప్పుడు స్పష్టతనిస్తోంది. పాక్‌తో ఉద్రిక్తతల విషయంలో మూడో వ్యక్తి ప్రమేయం లేదంటూ స్పష్టం చేస్తూ వస్తోంది. అయినప్పటికీ ట్రంప్ మాత్రం ఆ క్రెడిట్ తనదేనంటూ చెప్పుకుంటూ తిరుగుతున్నారు. అయితే, ట్రంప్ ప్రచారంలో వాస్తవం లేదని ఇప్పుడు తేలిపోయింది. ఈ విషయాన్ని పాక్ మంత్రి స్వయంగా చెప్పడం హాట్‌టాపిక్‌గా మారింది.ప్రముఖ వార్తా సంస్థ ఆల్ జజీరాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాక్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ మాట్లాడుతూ.. ఇటీవలే జరిగిన 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలపై ఇషాక్ దార్ కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల మధ్య సమస్యల పరిష్కారానికి భారత్ ఎప్పుడూ మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని అంగీకరించలేదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని అమెరికా మంత్రి మార్కో రూబియో తనకు చెప్పినట్లు తెలిపారు. 'యుద్ధ నివారణ కోసం భారత్‌తో ఏ విధమైన చర్చలు జరిగాయి అని నేను అమెరికా మంత్రి మార్కో రూబియోను ప్రశ్నించాను. అందుకు ఆయన.. ఈ వివాదంలో ఏ మూడో దేశం జోక్యాన్నైనా భారత్ కోరుకోలేదని చెప్పారు. దీనిని పూర్తిగా ద్వైపాక్షిక అంశంగానే పరిగణించిందని రూబియో స్పష్టం చేశారు' అని ఇషాక్ దార్ పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలతో ట్రంప్ ప్రచారంలో వాస్తవం లేదని మరోసారి స్పష్టమైంది.

# ఇజ్రాయిల్‌కు గూఢచర్యం ఆరోపణలపై వ్యక్తిని ఉరితీసిన ఇరాన్



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

ఇజ్రాయిల్‌కు గూఢచర్యం నెరుపుతున్నాడని ఆరోపిస్తూ ఒక వ్యక్తిని ఇరాన్ బుధవారం ఉరి తీసింది. ఆ వ్యక్తిని బాబక్ షాబాజిగా గుర్తించారు. ఇరాన్ డేటా సెంటర్లకు, భద్రతా సంస్థలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని ఇజ్రాయిల్‌కు విక్రయిస్తున్నాడని జ్యుడీషియరీకి చెందిన మిజాన్ వార్తా సంస్థ తెలిపింది. అయితే మానవ హక్కుల కార్యకర్తలు దీంతో విభేదిస్తున్నారు. ఉక్రెయిన్‌కు తాను సాయమందించడానికి సిద్ధంగా వున్నానంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి ఒక లేఖ రాసినందుకే షాబాజిని నిర్బంధించారని వారు పేర్కొంటున్నారు.జెలెన్‌స్కీకు పంపిన సందేశాన్ని ఒక ఉదాహరణగా చూపుతూ ఇజ్రాయిల్‌కు గూఢచర్యం చేస్తున్నారని ఆరోపణలు చేశారని మానవ హక్కుల గ్రూపు పేర్కొంది. ఇరాన్, రష్యాకు డ్రోన్లను సరఫరా చేస్తోంది. వాటిని ఉపయోగించి ఉక్రెయిన్‌పై దాడులకు రష్యా దిగుతోంది. ఈ నేపథ్యంలో షాబాజిని ఉరితీసే ప్రమాదం వుందంటూ ఇరాన్ హ్యూమన్ రైట్స్ ఇప్పటికే హెచ్చరికలు చేసింది. ఉరి శిక్ష ఏ విధంగా అమలు జరిగిందనే వివరాలు బయటకు రాలేదు. ఇజ్రాయిల్‌తో 12రోజుల పాటు జరిగిన యుద్ధంలో గూఢచర్యానికి పాల్పడ్డారంటూ ఇరాన్ 8మందిని ఉరి తీసింది.

# సగానికి పైగా ఓటర్లకు 'ఆ' అవసరం ఉండదు

## దేశవ్యాప్తంగా ఎస్‌ఐఆర్‌పై ఇసి అధికారుల అంచనా




**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

దేశవ్యాప్తంగా త్వరలో జరిగే ఎస్‌ఐఆర్ ప్రక్రియలో అనేక రాష్ట్రాల్లోని సగానికి పైగా ఓటర్లు తమ గుర్తింపు కోసం ఎలాంటి పత్రాలను సమర్పించాల్సిన అవసరం ఉండకపోవచ్చునని ఎన్నికల కమిషన్ అధికారులు బుధవారం తెలిపారు. ఈ ఓటర్లు తమ రాష్ట్రాల్లో జరిగిన చివరి ఎస్‌ఐఆర్ ఓటర్ల జాబితాలో స్థానం దక్కించుకోవడమే ఇందుకు కారణమని అధికారులు తెలిపారు. అనేక రాష్ట్రాల్లో 2002 నుంచి 2004 మధ్యనే చివరిగా ఎస్‌ఐఆర్ ప్రక్రియను నిర్వహించారని అధికారులు గుర్తు చేశారు. త్వరలో దేశవ్యాప్తంగా జరిగే ఎస్‌ఐఆర్ ప్రక్రియకు ఈ ఏడాదులనే కటాఫ్ తేదీ నిర్ణయిస్తారని భావిస్తున్నారు. అయితే దేశవ్యాప్త ఎస్‌ఐఆర్‌కు కటాఫ్ తేదీని, ఎస్‌ఐఆర్ ప్రక్రియను ఎప్పుడు ప్రారంభించాలనే విషయంపై ఇసి ఇంకా నిర్ణయం తీసుకోలేదు. అయితే ఆయా రాష్ట్రాల్లో చివరి సారిగా ఎస్‌ఐఆర్ ప్రక్రియ తరువాత ప్రచురించబడిన వారి రాష్ట్రాల ఓటర్ల జాబితాను సిద్ధంగా ఉంచుకోవాలని ప్రధాన ఎన్నికల అధికారులకు ఇసి ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు తమ చివరి ఎస్‌ఐఆర్ తర్వాత ప్రచురించబడిన ఓటరు జాబితాను తమ వెబ్‌సైట్లలో ఉంచాయి. ఢిల్లీ ఎన్నిక కమిషన్ వెబ్‌సైట్‌లో ఎస్‌ఐఆర్ తరువాత తయారు చేసిన 2008 ఓటరు జాబితా ఉంది. ప్రస్తుతం బీహార్‌లో జరుగుతున్న ఎస్‌ఐఆర్‌పై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఓటర్లు తమ గుర్తింపు కోసం 11 రకాల పత్రాలను అడగడం, ఇందులో ఆధార్, పాన్ కార్డుల లేకపోవడంపై తీవ్ర స్థాయి విమర్శలు వచ్చాయి. చివరికి సుప్రీంకోర్టు ఆదేశంతో ఆధార్‌ను ఇసి అంగీకరిస్తుంది. అలాగే అర్హత కలిగిన ఏ పౌరుడు కూడా ఎస్‌ఐఆర్ ప్రక్రియలో వెనుకబడకుండా చూడాలని సుప్రీంకోర్టు ఇసిని ఆదేశించింది.

# భారత్ ప్రధానికి పుట్టిన రోజు శుభాకాంక్షలు

## యూఎస్ ప్రెసిడెంట్



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

ప్రధానమంత్రి మోడీ 75వ పుట్టినరోజును పురస్కరించుకొని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రధానికి శుభాకాంక్షలు తెలిపారు. తన మిత్రుడు ట్రంప్ ఫోన్ చేశారని ప్రధాని మోడీ ఎక్స్ (ట్వీట్) వేదికగా బుధవారం పోస్టు చేశారు. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫాంలో పోస్ట్ చేసిన ప్రకారం " నా స్నేహితుడు ప్రధాని నరేంద్ర మోడీతో అద్భుతమైన ఫోన్ కాల్ జరిగింది. నేను వారికి హ్యాపీ బర్త్‌డే చెప్పాను ! వారు గొప్ప పని చేస్తున్నారు. నరేంద్ర : రష్యా – ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడంలో మీ మద్దతుకు ధన్యవాదాలు! " అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ పోస్టుకు ప్రధాని మోడీ స్పందిస్తూ ట్రంప్ లాగే తానూ భారత్–అమెరికా సమగ్ర భాగస్వామ్యానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ప్రపంచ భాగస్వామ్యాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉక్రెయిన్–రష్యా వివాద పరిష్కారం కోసం ట్రంప్ చొరవకు మద్దతు ఇస్తున్నట్లు మోడీ తెలిపారు.

# గతేడాదిలో 146 మంది పర్యావరణవేత్తల హత్య

**బొగోటా ప్రజా స్వేచ్ఛ**

గత సంవత్సర కాలంలో ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం పోరాడుతున్న 146 మంది హత్యకు గురికావడమో,కనిపించకుండా పోవడమో జరిగిందని గ్లోబల్ విట్నెస్ అనే ఎన్‌జీఓ సంస్థ వెల్లడించింది. ఈ మేరకు ఆ సంస్థ బుధవారం ఒక నివేదిక విడుదల చేసింది. ఇలా అదృశ్యమైన వారిలో మూడోవంతు మంది కొలంబియాలోనే ఉన్నారని సంస్థ పేర్కొంది. పర్యావరణవేత్తల హత్యలు, అదృశ్యానికి సంబంధించి చాలా దేశాల్లో వివరాలు తక్కువగా నమోదవుతున్నాయని నివేదికలో ఆ సంస్థ తెలిపింది. 2024లో లాటిన్ అమెరికాలో అత్యధికమంది కార్యకర్తలు హత్య, అదృశ్యమైనట్లు గ్లోబల్ విట్నెస్ ప్రకటించింది. ప్రపంచంలోనే పర్యావరణ పరిరక్షకులకు అత్యంత ప్రాణాంతకమైన దేశంగా కొలంబియా ఉందని వివరించింది. 20 హత్యలు, అదృశ్య కేసులతో గ్వాటెమాల ఈ జాబితాలో రెండవ స్థానంలో ఉంది. తర్వాత మెక్సికో(19), బ్రెజిల్ (12), పిలిప్పీన్స్ (8)లు ఉన్నాయి. ఆయా దేశాల్లో హత్యకు గురైన వారిలో ఎక్కువమంది రైతులు, జర్నలిస్టులు, న్యాయవాదులుఉన్నారు.

# యెమెన్ పోర్ట్‌పై ఇజ్రాయిల్ దాడులు




**ఆడెన్(యెమెన్) ప్రజా స్వేచ్ఛ**

యెమెన్‌పై ఇజ్రాయిల్ విరుచుకుపడింది. హొడెడాపై వైమానిక దాడులు చేపట్టింది. హొడెడా ఓడరేవు వద్ద హౌతీలు వినియోగించే " సైనిక మౌలిక సదుపాయాలను" ధ్వంసం చేసినట్లు ఇజ్రాయిల్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఇజ్రాయిల్, దాని మిత్రదేశాలపై దాడులు చేయడానికి, ఇరాన్ ప్రభుత్వం పంపిణీ చేసిన ఆయుధాలను హౌతీలకు అందచేయడానికి హొడెడా ఓడరేవును వినియోగిస్తున్నారని ఆ ప్రకటన పర్కొంది. వైమానిక రక్షణ దళాలు ప్రస్తుతం తమ దేశంపై దురాక్రమణకు పాల్పడుతున్న ఇజ్రాయిల్ విమానాలను అడ్డుకుంటున్నాయని హౌతీ ప్రతినిధి ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. యెమెన్ రాజధాని సనాపై గతవారం ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడుల్లో మరణించిన 31మంది అంత్యక్రియలకు వందలాది మంది హాజరయ్యారు. అదే సమయంలో తాజా దాడులు కూడా చోటు చేసుకున్నాయి.

# గాజాపై దాడులు ఉధృతం

**డజన్ల సంఖ్యలో మరణాలు నమోదు**
**ఇప్పటివరకు 65వేల మంది పాలస్తీనియన్లు మృతి**
**యెమెన్ పోర్టుపై దాడులు**



**గాజా ప్రజా స్వేచ్ఛ**

అంతర్జాతీయంగా ఎన్ని విమర్శలు, ఖండనలు వస్తున్నా వాటిని బేఖాతరు చేస్తూ ఇజ్రాయిల్ గాజా వ్యాప్తంగా పూర్తి స్థాయి భూతల దాడులను ఉధృతం చేసింది. గాజా నగరంపై బాంబుల వర్షం కురుస్తోందని, అడ్డూ అదుపు లేకుండా పేలుళ్ళు కొనసాగుతునే వున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దాడులతో గాజాలో బుధవారం ఉదయం నుండి డజన్ల సంఖ్యలో పాలస్తీనియన్లు మరణించారు. అలాగే, గాజాను ప్రజలు తక్షణమే వదలి దక్షిణ ప్రాంతానికి తరలివెళ్లిపోవాలని ఇజ్రాయిల్ సైన్యం ఆదేశాలు జారీ చేయడంతో వందలు వేల సంఖ్యలో ప్రజలు మూటా ముల్లె సద్దుకుని పిల్లలు, వృద్ధులను తీసుకుని ప్రాణాలు అరచేతిలో పట్టుకుని వెళుతున్నారు. ఇజ్రాయిల్ సైన్యం పెద్ద ఎత్తున సాగుతున్న ఈ దాడుల్లో ట్యాంకులు, జెట్ విమానాలతో పాటూ నావికాదళ బోట్లు కూడా పాల్గొంటున్నాయి. దాదాపు రెండేళ్ళుగా సాగుతున్న ఈ దాడుల్లో 65,062మంది పాలస్తీనియన్లు మరణించగా, 1,65,697మంది గాయపడ్డారు. ఇంకా వేలాదిమంది ప్రజలు శిధిలాల కుప్పల కింద పడి నలిగిపోయారు.

## ఈవీఎంపై ఇక అభ్యర్థుల ఫోటోలు

(మొదటి తరువాయి)

నుంచి ప్రారంభిస్తున్నట్లు- చెప్పింది. ఎన్నికల నియమావళి, 1961 లోని రూల్ 49ఇ నింబంధనలను మారుస్తూ.. అభ్యర్థుల ఫోటోలను పెద్దసైజులో.. కలర్ లో ప్రింట్ చేయనున్నట్లు- ప్రకటించింది. ఇంతకు మందు లేయౌట్ బ్లాక్ అండ్ వైట్ లో ఉండేది. ఫోటోలు చిన్నవిగా అస్పష్టంగా ఉండేవి. ఇప్పుడు ఓటర్లకు ఎలంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు- పేర్కొంది. అదే విధంగా సీరియల్ నెంబర్ కూడా చాలా స్పష్టంగా ఇవ్వనున్నట్లు- పేర్కొంది. గతంలో ఉన్న నిబంధనల ప్రకారం.. ఈవీఎం బ్యాలెట్ పేపర్లపై కేవలం క్యాండిడేట్స్ డీటైల్స్ ఉంటే సరిపోయేవి. అంటే అభ్యర్థి పేరు, పార్టీ గుర్తు , సీరియల్ నెంబర్, చిన్న ఫోటో (బ్లాక్ అండ్ వైట్ లో) ఉండేది. మార్చిన నిబంధనల ప్రకారం.. బ్యాలట్ కు సంబంధించి డిజైన్, లేయౌట్ పూర్తిగా ఓటర్ ఫ్రెండ్లీగా తయారు చేస్తున్నట్లు- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్ బూత్ లలో ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఇప్పటికే గత ఆరు నెలల్లో ఎన్నికలకు సంబంధించి 28 మార్పులు తీసుకొచ్చినట్లు- చెప్పిన ఈసీ.. ఎన్నికల సరళిని సులభతరం చేసేందుకు నిబంధనలు మార్చుతున్నట్లు- పేర్కొంది. అభ్యర్థుల పేర్లతో పాటు- నోటా కూడా ఒకే ఫాంట్ లో.. లార్జ్ సైజ్ లో ప్రింట్ అవుతుందని తెలిపింది.

## పాక్ అణుబెదరింపులకు లొంగేది లేదు

(మొదటి తరువాయి)

ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

## పంట వ్యర్థాలను తగులబెడుతూ పర్యావరణ విధ్వంసమా

(మొదటి తరువాయి)

అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ తెలిపారు. అయితే ఉపగ్రహాలు ఆయా ప్రాంతాల్లో వెళుతున్నప్పుడు కాకుండా మిగిలిన సమయాల్లో పంట వ్యర్థాలను కాల్చుకోవచ్చని అధికారులు తమకు చెప్పినట్టు- రైతులు పదేపదే చెబుతున్నారని, దీనిపై ఎన్నిసార్లు ఉత్తర్వులు ఇచ్చినా ప్రయోజనం ఉండటం లేదని విన్నవించారు. దీంతో ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. కొందరినైనా జైలుకు పంపితేనే తక్కినవారికి సరైన సందేశం వెళ్తుందన్నారు. రైతులపై జరిమానా విధించే ఆలోచన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలనే నిజమైన ఉద్దేశమే ఉంటే మీరెందుకు ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని నిలదీశారు. వ్యర్థ పదార్థాలను తగులబెట్టేందుకు బయోఫ్యూయెల్స్ వాడుతున్నట్టు- కూడా వార్తలు వస్తున్నాయని సీజేఐ అన్నారు. రైతులు ప్రత్యేకమైన వారే, వాళ్ల వల్లే మనకు అన్నం దొరుకుతుంది. అలాగని పర్యావరణాన్ని పాడుచేస్తుంటే చూస్తూ ఊరుకోలేం కదా? అని ప్రశ్నించారు. కొన్ని రాష్ట్రాల్లోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల్లో ఖాళీలు ఉండటంపైనా సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. మూడు నెలల్లోగా అన్ని ఖాళీలను భర్తీ చేయాలని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ- మేనేజిమెంట్‌కు అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ప్రతి ఏడాది శీతాకాలంలో ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుంటోంది. పొల్యూషన్‌కు పంట వ్యర్థాలను తగులబెట్టడం ప్రధాన కారణంగా గుర్తించారు.

## ఓటర్ల జాబితా ప్రక్షాళలను స్వాగతిస్తున్నాం

(మొదటి తరువాయి)

కాపాడేందుకే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇటీవల 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహించింది. వారి ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. దేశ ఓటర్లను విశ్వసించడం లేదు. హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోందని అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అమిత్ షా తెలిపారు. గత 11 ఏళ్లలో 60 కోట్లమంది పేదలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించినట్లు- చెప్పారు. సర్జికల్ స్ట్రయిక్స్ వైమానిక దాడుల ద్వారా ప్రధాని మోదీ దేశ సరిహద్దుల్లో భద్రతను కాపాడుతున్నారని ప్రశంసించారు. 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారన్నారు.

## సరైన సమయంలో కెసిఆర్ జనంలోకి వస్తారు

(మొదటి తరువాయి)

అని కేటీఆర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గ్రూప్ 1 అభ్యర్థులు సమావేశం కూడా పెట్టుకోలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని మండిపడ్డారు. నాపై కోపంతో సిరిసిల్ల నేతన్నల పొట్ట కొట్టారు. చేనేత పరిశ్రమను అతలకుతలం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకల్లా ఉంది. పాలన అద్భుతంగా ఉందనుకుంటే వెంటనే ఉప ఎన్నికలు పెట్టండి. ఉప ఎన్నికలు పెడితే పాలన ఎలా ఉందో తేలిపోతుంది. గ్రూప్ 1 నియామక పక్రియపై హైకోర్టు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పాలి. ఉద్యోగాల కోసం మంత్రి డబ్బులడిగారని అభ్యర్థులే చెబుతున్నారు. సమాధానం చెప్పాల్సింది పోయి మాపై ఉసిగొల్పితే ఎలా? అన్నారు. మంత్రులకు తెలియకుండా కాళేశ్వరం కేసును సీఎం సీబీఐకి ఇచ్చారు. కాంగ్రెస్, భాజపా మధ్య ఎంత మంచి అవగాహన ఉందో తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంలో బంధుప్రీతి లేదని అంటున్నారు.. సుజన్ రెడ్డి, అమిత్ రెడ్డికి వందల కోట్ల కాంట్రాక్టులు ఎలా వచ్చాయని అన్నారు. కోర్టు తుది తీర్పువచ్చేదాక అజారుద్దీన్ ఎమ్మెల్సీ కాలేరు. అజారుద్దీన్ క్రికెట్‌లో బాగా కట్‌లు కొట్టేవారు. ఇప్పుడు అజారుద్దీన్‌కే పెద్ద కట్ కొట్టారు. ప్రస్తుతం ఆయన త్రిశంకు స్వర్గంలో మిగిలిపోయారు.

## ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

### 1,743 పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం



హైదరాబాద్,

ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీకి తెలంగాణ పోలీసు నియామక మండలి బుధవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు 1000 డ్రైవర్లు, 743 శ్రామిక్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు పేర్కొన్నది. అక్టోబర్ 8న ఉదయం 8గంటల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్టు వెల్లడించింది. అదేనెల 28 దరఖాస్తులకు చివరి గడువుగా నిర్ణయించినట్టు తెలిపింది. వివరాలకు www.tgprb.inవెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించింది.

# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

(మొదటి తరువాయి)

మారబోతున్నాయి. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకు ట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్భందంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం.. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం.. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు.. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం.. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం.. తప్పులుంటే దిద్దుకుంటు-న్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం అని సిఎం రేవంత్ వివరించారు. అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ-పడాలన్న తపనతో పని చేస్తున్నాం.. ప్రతి పేదవాడి మొఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం.. ఏడు దశాబ్దాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా.. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటు-ంది.. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

## 140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జిఎస్టీ

(మొదటి తరువాయి)

అన్నారు. రైతులకు మేలు చేసే విషయంలో నష్టమైనా ఫర్వాలేదని ప్రధాని మోడీ పట్టుబట్టారని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి. నాలుగు శ్లాబ్‌ల నుంచి రెండు శ్లాబ్‌లకు తగ్గించాం. 12 శాతంలో ఉండే వస్తువులు దాదాపు 99 శాతం 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017కు ముందు 17 రకాల పన్నులు ఉండేవి.. వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవి. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది. అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను.. నాలుగు శ్లాబ్‌ల రూపంలో తీసుకొచ్చిందే జీఎస్టీ అని అన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం లభించింది. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశాం. యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చాం. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తారా? గతంలో 65 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండేవాళ్లు. ఈ 8 ఏళ్లలో ఆ సంఖ్య 1.51 కోట్లకు చేరిందని నిర్మలా సీతారామన్ వివరించారు. ఇప్పటికే అనేక రంగాల్లో జిఎస్టి ప్రయోజనాలు చేకూరాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. జిఎస్టి స్లాబులను నాలుగు నుంచి రెండుకు తగ్గించామని అన్నారు.అన్నింటినీ కలిపి ఒకే పన్ను, నాలుగు స్లాబ్ లుగా తీసుకొచ్చిందే జిఎస్టి అని తెలియజేశారు. 2017 కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేదని, 2017 కు ముందు 65 లక్షల మంది పన్ను చెల్లించే వారని అన్నారు. ఈ 8 ఏళ్లలో పన్ను చెల్లింపు దారులు 1.51 కోట్లకు చేరారని, 2018 లో జిఎస్టి ద్వారా రూ. 7.19 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని కొనియాడారు. 2025 లో జిఎస్టి ద్వారా రూ. 22.08 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, ప్రజలపై భారం తగ్గించేందుకే జిఎస్టి తీసుకొచ్చామని అన్నారు. వెన్న, నెయ్యి, వంటపాత్రలను 12 నుంచి 5 శాతానికి, పప్పులు, చింతపండు, ఉప్పును తెచ్చామని, హెయిర్ ఆయిల్, షాంపును 18 నుంచి 5 శాతానికి తీసుకొచ్చామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మధ్యతరగతి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నామని, కారు, ఫ్రిజ్, ఎసిని 28 శాతానికి తీసుకొచ్చామని చెప్పారు. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు చేశామని, పురుగులమందులు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను దృష్టిలో పెట్టు-కున్నామని అన్నారు.

## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ తరపున ఎమ్మెల్సీ అయిన తీన్మార్ మల్లన్న ఆ తర్వాత పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లు- పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. బీసీ కులగణన సర్వేపై అనుచిత వ్యాఖ్యలు, పార్టీ విధానాలు ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడినట్లు- కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్ అయ్యింది. దీంతో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ- ఈ ఏడాది ఫిబ్రవరి 5న ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. అయితే మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాకపోవడంతో మే 1న కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయన్ని సస్పెండ్ చేశారు. ఈ మేరకు బీసీ భావజాలాన్ని ప్రజల్లోకి మల్లన్న బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తెలంగాణ రాజ్యాధికార పార్టీని ప్రకటించారు. అయితే ఈ పార్టీ తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి పాత్ర పోషిస్తుందో వేచి చూడాల్సిందే.

## ఆరోగ్యశ్రీని నిలిపి వేయడం తగదు

(మొదటి తరువాయి)

తెలిపారు. ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య శ్రీ నిలిపి వేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ ఉచిత పరిమితి రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడంతో పాటు- ప్రైవేటు- ఆసుపత్రులకు రూ.1,779 కోట్లు- చెల్లించినట్లు- తెలిపారు. 2014-23 నవంబర్ వరకు సగటు-న నెలకు రూ.57 కోట్ల చెల్లించగా 2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకు సగటు-న రూ.75 కోట్లు- చెల్లించినట్లు- చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపు లు జరుపుతున్నారని, ఇప్పటికే రూ.100 కోట్లు- విడుదల చేసినట్లు- చెప్పారు. పెండింగ్ డబ్బులు విడతల వారిగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినందున.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యా లను కోరారు.

# నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్

(మొదటి తరువాయి)

నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు-న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో ముక్తి దివస్ చేసుకుంటే.. ఇక్కడెందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. పేర్లు మార్చి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు వేడుకలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మజ్లిస్‌కు భయపడి చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించారని వివరించారు. నిజాం నిరంకుశ పాలన తలచుకుంటే ప్రజల రక్తం మరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించారన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని.. మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటు- బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు-లో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు.

అంతకుముందు అసెంబ్లీ ముందున్న పటేల్ విగ్రహానికి కేంద్రమంత్రులు నివాళి అర్పించారు.

## సంపాదకీయం

# 'సుప్రీం' వ్యాఖ్యలు




బీహార్‌లో తమ ఓటు హక్కు కోసం ఉద్యమిస్తున్న ప్రజలకు, వక్ఫ్‌బోర్డు పరిరక్షణ కోసం కోర్టును ఆశ్రయించిన మైనార్టీలకు అత్యున్నత న్యాయస్థాన వ్యాఖ్యలు కొంత ఊరటనిచ్చాయి. సుప్రీంకోర్టు స్పందించి వక్ఫ్‌బోర్టుకు సంబంధించిన కొన్ని అంశాలపై స్టే ప్రకటించింది. 'సర్' (ఓటర్ల జాబితా సవరణ)కైతే హెచ్చరికనే జారీ చేసింది. కేంద్రానికి ఇవి అంత ఘాటుగా తాకకపోయినా ఎప్పటికైనా ప్రజాస్వామ్యం, లౌకికత్వమే వర్ధిల్లుతుందనే భరోసాను కొంతమేరకైనా ప్రజలకు ఇచ్చాయి. రాజ్యాంగ బద్ధంగా, అత్యంత స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ను కేంద్రం తన గుప్పెట్లో పెట్టుకుంది. 'సర్'ను ప్రయోగించి ఎన్నికల కమిషన్ బీహార్ ప్రజల ఓట్లను లక్షల్లో గల్లంతు చేసింది. రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును లాగేసుకోవడంతో బీహార్ ప్రజలు ఆందోళనకు దిగారు. 'ఓట్ చోరీ' అంటూ వీధుల్లోకి వచ్చి ఉద్యమిస్తున్నారు. చివరకు ఓటు హక్కు కోసం ప్రజలు అత్యున్నత ధర్మాసనాన్ని ఆశ్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ఈ ఓట్ల తొలగింపు ఒక్క బీహార్ రాష్ట్రంతో ఆగేది కాదు. దేశ వ్యాప్తంగా 'సర్'ను ప్రయోగించి తమకు అనుకూలంగా లేని ఓటర్లను జాబితా నుండి తొలగించే ప్రయత్నం చేస్తున్నారు బీజేపీ పాలకులు. వారి పాలనలో ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందనటానికి ఇంతకంటే నిదర్శనం ఇంకేం కావాలి? అందుకే ప్రతిపక్ష పార్టీలన్నీ ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు నడుంబిగిస్తున్నాయి. కాస్త ఆలస్యంగానైనా సుప్రీం కోర్టు దీనిపై స్పందించింది. ఓట్ల తొలగింపు చట్టవిరద్ధమని తేలితే 'సర్'ను రద్దు చేస్తామని హెచ్చరించింది. అలాగే ప్రతి దానికి ఆధార్‌తో లింకు పెడుతున్న ప్రభుత్వం ఓట్ల నమోదులో మాత్రం దాన్ని పక్కన ఎందుకు పెడుతోందంటూ ప్రజలు వేస్తున్న ప్రశ్నకు సైతం కోర్టు బాగానే స్పందించింది. ఇకపై ఆధార్‌ను సైతం పరిగణలోనికి తీసుకోవాలని స్పష్టం చేసింది. అంతేకాదు తమ తుది తీర్పు కేవలం ఒక్క బీహార్ రాష్ట్రానికే కాదు, మొత్తం దేశానికే వర్తిస్తుందని స్పష్టం చేసింది. అయితే తుది తీర్పు రాజ్యాంగ హక్కులను రక్షించేదిగా ఉండాలని ఆశిద్దాం. ఓట్ల తొలగింపులో ఎన్నికల కమిషన్, ఓటర్లు ఉన్నారా లేరా అనే ప్రాథమిక సర్వేనే చేపట్టలేదు. పైగా బతికున్న వారిని కూడా చంపేసింది. ఇటువంటి సాక్షాధారాలను బహిరం గంగా ప్రకటించి రాహుల్ గాంధీ ప్రశ్నిం చారు. 'ఓట్ చోరీ' నినాదం ప్రజలలోనూ కదలిక తెచ్చింది. ఇక నిత్యం పేదరికంలో అల్లాడుతున్న ముస్లింలకు వక్ఫ్‌బోర్డు ద్వారా కొద్దో గొప్పో ఆర్థిక చేయూత అందుతుంది. ఇప్పుడు అది కూడా దూరం చేసేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోంది. వక్ఫ్‌బోర్డుపై పెత్తనం చెలాయించేందుకు, దాన్ని తన గుప్పెట్లో పెట్టుకునేందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటుంది. ఆ ఉద్దేశంతోనే వక్ఫ్‌బోర్డు చట్టంలో అనేక సవరణలు తీసుకొచ్చింది. ఆ సవరణలను సవాల్ చేస్తూ వారూ కోర్టు మెట్లు ఎక్కారు. దాంతో ఆ సవరణల్లో కూడా కొన్ని అంశాలపై సుప్రీం కోర్టు స్టే ఇచ్చింది. వక్ఫ్‌బోర్డ్ సవరణకు సంబంధించి ముఖ్యమైనది సెక్షన్ 3 (ఆర్). ముస్లిమేతరులు ఎవ్వరూ వక్ఫ్‌బోర్డుకు తమ ఆస్తులను దానం చేయకూడదని ఉంది. అలా దానం చేయాలంటే కనీసం వారు ఐదేండ్లుగా ముస్లిం మతాన్ని ఆచరిస్తున్నట్టు రుజువు చేసుకోవాలి. ఈ సవరణ ద్వారా వక్ఫ్‌బోర్డుకు ఇతర మతాల నుండి ఎలాంటి దానధర్మాలు రాకుండా నిలిపివేసే ప్రయత్నం చేస్తోంది బీజేపీ ప్రభుత్వం. భిన్నత్వంలో ఏకత్వానికి మారుపేరుగా ఉన్న మన దేశంలో ఇలాంటి సవరణ సరైనది కాదు. ఇది కేవలం హిందూ ముస్లింల మధ్య విభజన సృష్టించేందుకు కేంద్రం పన్నిన పన్నాగం. అలాంటి సవరణపై సుప్రీం కోర్టు స్టే ఇవ్వడం స్వాగతించాల్సిందే. అలాగే వక్ఫ్‌బోర్డు ఎక్స్ అఫీషియో అధికారి ముస్లిం సమా జానికి చెందినవారే ఉండాలని, అలాగే బోర్డులో మెజార్టీ సభ్యులు ముస్లిం వారే ఉండాలని కూడా సుప్రీం చెప్పింది. వీటన్నింటినీ వక్ఫ్‌బోర్డు పరిరక్షణకు, దేశ లౌకికత్వాన్ని కాపాడుకోవడానికి ఉపయోగపడే అంశాలుగా మనం చూడవచ్చు. బీహార్ ఓట్ల గల్లంతు విషయంలో కానీ, వక్ఫ్‌బోర్డు చట్ట సవరణకు సంబంధించి కానీ సుప్రీం కోర్టు స్పందించిన తీరు కేంద్ర ప్రభుత్వ తప్పుడు విధానాలకు కొంతమేరకైనా అడ్డుకట్ట వేసే విధంగా ఉంది. ఏది ఏమైనా ప్రజాస్వామ్యం కోసం ప్రజలు చేస్తున్న పోరాటానికి సుప్రీం జోక్యం కొంత ధైర్యాన్ని కలిగించింది. హక్కులు కాలరాయబడుతూ, పాలకులే పీడకులవుతున్న వేళ ప్రజలు న్యాయం కోసం ఆశగా, నమ్మకంగా ఎదురు చూస్తున్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవల్సిన బాధ్యత అత్యున్నత ధర్మాసనానికి ఉంది. అందుకే తన తుది తీర్పులో మరింత స్పష్టతను ప్రదర్శిస్తుందని ఆశిద్దాం.

# తెలంగాణ విద్యావిధానం దేశానికి దిక్సూచి

-పేదరిక నిర్మూలనకు చదువొక్కటే మార్గం
-విజన్ డాక్యుమెంట్-2047లో విద్యకు ప్రత్యేక అధ్యాయం
-భాష, జ్ఞానం, నైపుణ్యాలు, క్రీడలు మేళవింపుతో ఉండాలి
-1 నుంచి 12వ తరగతి వరకు సమూల ప్రక్షాళనే ప్రభుత్వ ధ్యేయం
-సిలబస్, వనరుల సమీకరణ, విధానం అమలుపై స్పష్టత అవసరం
- సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్ - ప్రజా స్వేచ్ఛ**
క్షేత్రస్థాయి పరిస్థితులు, అధ్యయనం, భవిష్యత్ అవసరాలకు తగినట్టు రూపొందించే తెలంగాణ విద్యావిధానం దేశానికి దిక్సూచిలా మారాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గమని అన్నారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047లో విద్యారంగానికి ప్రత్యేక అధ్యాయం ఉంటుందని చెప్పారు. విద్యారంగాన్ని సమూల ప్రక్షాళన చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఒకటి నుంచి 12వ తరగతి వరకు సమూల మార్పులు రావాల్సిన అవసరముందని చెప్పారు. అందుకోసం సలహాలు, సూచనలు ఇవ్వాలని విద్యావేత్తలను కోరారు. తెలంగాణ విద్యావిధానం రూపకల్పనపై బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కమిటీ చైర్మెన్, ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు, విద్యాకమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి, ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె రామకృష్ణారావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, ఎమ్మెల్సీలు ఎం కోదండరామ్, పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ఏవీఎన్ రెడ్డి, మల్క కొమరయ్య, విద్యావేత్తలు, వీసీలు, సీఎం ముఖ్యకార్యదర్శి వి శేషాద్రితోపాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత విద్యావిధానంలో భాష ఉన్న వారి దగ్గర జ్ఞానం లేదనీ, జ్ఞానం ఉన్న చోట భాష లేదనీ, రెండూ ఉన్న చోట నైపుణ్యాలు లేవని చెప్పారు. ఈ మూడింటి కలబోతగా విద్య ఉండాలని అన్నారు. గతంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వాలు భూముల పంపకం నిధుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టేవని గుర్తు చేశారు. ఇప్పుడు పంపకానికి భూములు, తగినన్ని నిధులు లేవన్నారు. ఇప్పుడు పేదరిక నిర్మూలనకు విద్య తప్ప మరో ఆయుధం లేదని ఆయన స్పష్టం చేశారు. విద్యారంగం ప్రాధాన్యతను గుర్తించినందునే భారత తొలి ప్రధాని నెహ్రూ దేశంలో విశ్వవిద్యాలయాలు, ఐఐటీలు వంటి ఉన్నత విద్యా సంస్థలను స్థాపించారని గుర్తు చేశారు.

**సరళీకృత విధానం అమలైనా విద్యాప్రమాణాలు పెరగలేదు**

మిశ్రమ ఆర్థిక వ్యవస్థగా ఉన్న కాలంలో ఉద్యోగావకాశాలకు అనేక పరిమితులున్నాయని రేవంత్‌రెడ్డి అన్నారు. సరళీకృత ఆర్థిక వ్యవస్థ అమల్లోకి వచ్చిన తర్వాత దేశ, విదేశాల్లో ఉపాధి అవకాశాలు భారీగా పెరిగినప్పటికీ విద్యాప్రమాణాలు ఆస్థాయిలో పెరగకపోవడంతో వాటిని అందిపుచ్చుకోవడంలో విఫలమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాలానుగుణంగా ఇంజినీరింగ్ కాలేజీలు వచ్చినందునే పెద్దసంఖ్యలో సాఫ్ట్‌వేర్ రంగంలో యువత రాణిస్తున్నదని వివరించారు. రాష్ట్రంలో ఏటా బయటకు వస్తున్న లక్షలాది మంది ఇంజినీరింగ్ విద్యార్థుల్లో పది శాతం మందికి కూడా ఉద్యోగాలు దక్కడం లేదన్నారు. తగినంత నైపుణ్యం లేకపోవడమే అందుకు కారణమ న్నారు. ఆ రంగంలో నైపుణ్యాలు పెంచడంతోపాటు పలు రంగాల్లో అవకాశాలు విస్తృతమైనందున ఆ అవకాశాలు అందిపుచ్చుకునేలా విద్యారంగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరముందన్నారు.

**నిధులు కేటాయిస్తున్నా సర్కారు బడుల్లో తగ్గుతున్న విద్యార్థులు**

విద్యారంగానికి భారీఎత్తున నిధులు కేటాయిస్తున్నా ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుముఖం పడుతోందని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రయివేటు పాఠశాలలు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీతో ప్రారంభిస్తుంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ప్రారంభమవుతు న్నాయని వివరించారు. నర్సరీకి ప్రయివేటు పాఠశాలలో చేరిన వారు తిరిగి ప్రభుత్వ పాఠశాలల వైపు చూడడం లేదన్నారు. విద్యార్థుల రాకపోకలు, తగిన శ్రద్ధ చూపుతారనే కారణంతో తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రయివేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ బడులు ఆ రకమైన ధీమా కల్పించగల్గితే తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పుతారనీ, తెలంగాణ విద్యా విధానం రూపకల్పనలో ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకోవాలని సీఎం సూచించారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# తెరుచుకున్న శ్రీనగర్ -జమ్ము హైవే

**శ్రీనగర్- ప్రజా స్వేచ్ఛ**
శ్రీనగర్-జమ్ము జాతీయ రహదారి (ఎన్‌హెచ్-44)ని బుధవారం భారీ వాహనాల కోసం తెరిచారు. గత మూడువారాలుగా ఈ హైవేను మూసివేయడంతో వందలాది ట్రక్కులు ఈ రహదారిపై నిలిచిపోయిన సంగతి తెలిసిందే. గత నెల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదల కారణంగా రహదారి తీవ్రంగా దెబ్బతినడంతో.. జమ్ముకాశ్మీర్‌ను ఇతర ప్రాంతాలకు కలిపే కీలకమైన ఈ రహదారిని అధికారులు మూసివేశారు. 270కి.మీ పొడవైన శ్రీనగర్-జమ్ము జాతీయ రహదారి గతవారం తిరిగి తెరుచుకున్నప్పటికీ.. కేవలం తేలికపాటి వాహనాలను మాత్రమే అనుమతించారు. దీంతో కాశ్మీర్ నుండి



ఆపిల్ పండ్లను రవాణా చేసే వాహనాలతో పలు భారీ వాహనాలు రోజుల తరబడి నిలిచిపోయాయి. రోజుల తరబడి ఆపిల్ వాహనాలు రోడ్లపై ఉండటంతో ఆపిల్ పళ్లు చెడిపోయాయి. రైతులు, వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. దీంతో ఒక కుట్రతోనే జాతీయ రహదారిని మూసివేశారని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై అనేక విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలోనే బుధవారం రహదారిని ప్రారంభించడం ప్రాధన్యతను సంతరించుకుంది. పండ్ల వాహనాలను క్లియర్ చేయడమే తమ లక్ష్యమని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్-గ్రామీణ) రవీంద్ర సింగ్ తెలిపారు. హైవేపై చిక్కుకుపోయిన అన్ని వాహనాలను మరియ పండ్ల మండీల వద్ద వేచి ఉన్న వాహనాలను ప్రాధాన్యత ప్రాతిపదికన తరలిస్తామని అన్నారు. డ్రైవర్లు ట్రాఫిక్ సిబ్బంది సూచనలను పాటించాలని హెచ్చరించారు. ట్రాఫిక్ ఉల్లంఘన

## భారత కాన్సులేట్‌ను స్వాధీనం చేసుకుంటాం..

**ఖలిస్తానీ గ్రూప్ బెదిరింపులు**



**న్యూఢిల్లీ - ప్రజా స్వేచ్ఛ**
ఖలిస్తానీ ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. భారత్-కెనడా మధ్య దౌత్య సంబంధాలు తిరిగి ప్రారంభమైన వేళ తీవ్ర బెదిరింపులకు పాల్పడ్డారు. వాంకోవర్ లోని భారత కాన్సులేట్ ను స్వాధీనం చేసుకుంటామంటూ హెచ్చరించారు. అమెరికాకు చెందిన ఖలిస్తానీ సంస్థ సిక్స్ ఫర్ జస్టిస్ ఈ బెదిరింపులకు పాల్పడింది. ఈ నెల 18న (గురువారం) వాంకోవర్‌లోని భారత కాన్సులేట్‌ను ముట్టడించి స్వాధీనం చేసుకుంటామని తెలిపింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ ఉండొద్దంటూ ఓ ప్రకటనలో హెచ్చరించింది. కెనడాలోని భారత హై కమిషనర్ దినేష్ పట్నాయక్‌ను లక్ష్యంగా చేసుకుని పోస్టర్లను కూడా విడుదల చేసింది.

## బ్రిటన్ ప్రధాని భారత్ పర్యటన..?



**న్యూఢిల్లీ - ప్రజా స్వేచ్ఛ**
బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ అక్టోబర్‌లో చివరి నాటికి భారత్‌లో పర్యటించనున్నారు. ప్రధాని మోడీ ఇటీవల లండన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, ఫిన్‌టెక్‌పై ఒప్పందాలు జరిగాయి. ఈ సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు కీర్ స్టార్మర్ అక్టోబర్‌లో భారత్‌కు రావొచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. వాస్తవంగా వేసవిలోనే ఈ పర్యటన జరగాల్సి ఉండగా అప్పుడు సాధ్యం కాలేదు. దీంతో అక్టోబర్ చివరి నాటికి పర్యటన ఉండొచ్చని వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు ఫిన్‌టెక్ సమావేశంలో భాగంగా కీర్ స్టార్మర్ ముంబైలోనే ఉండొచ్చని వర్గాలు భావిస్తున్నాయి. గత సంవత్సరంలో ప్రధాని మోడీ-కీర్ స్టార్మర్ అనేక సార్లు కలిశారు. ఇక గత జూలైలో కూడా మోడీ లండన్‌లో పర్యటించారు. రాబోయే సంవత్సరాల్లో ఇరు దేశాల మధ్య ఆర్థిక వ్యవస్థలు బలోపేతం దిశగా మరోసారి భేటీకానున్నారు.

# ఫోటో గ్రాఫర్ కుటుంబానికి చేయూత




**రామన్నపేట ప్రతినిధి ప్రజా స్వేచ్ఛ**
ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ నకిరేకంటి మహేష్ కుటుంబానికి రామన్నపేట మరియు చౌటుప్పల్ మండలాల ఫోటోగ్రాఫర్లు ఆర్థిక సహాయంగా వసూలు చేసిన 39700 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రోజు ఎన్నమాచారి జిల్లా సహాయ కార్యదర్శి భాషమల్ల సంతోష్ కాటంరాజు సీనియర్ ఫోటోగ్రాఫర్ జక్కా చలమందారెడ్డి రామన్నపేట మండలాధ్యక్షులు మెడబోయిన ఉపేందర్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు తూర్పునూరి సాయిలు రామన్నపేట మండల కోశాధికారి కమల్ శెట్టి శ్రీకాంత్ కుటుంబ భరోసా ఇంచార్జ్ పగుడాల శివ గణేష్ మాజీ వైస్ ఎంపీపీ నాగటిఉపేందర్ చౌటుప్పల్ మండలం సహాయ కార్యదర్శి రోషన్న గారి రాఘవేంద్ర,మొగిలి రమేష్, కాట్రేగు సంజీవ,నాగటి రవి గంగాపురం శ్రీనాథ్ తదితరులు పాల్గొనడం జరిగింది..

# బిజెపి పార్టీ అద్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం




**ప్రజా స్వేచ్ఛ**
**శేరిలింగంపల్లి ప్రతినిధి**
17 సెప్టెంబర్ రోజున నిజాం సర్కార్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సామాన్యులే సాయుధులై తిరగబడ్డ రోజు నిజాం పాలనకు చరమగీతం పాడిన రోజు రజాకార్ల రాకాసి మూకలను అణచి వేసి తెలంగాణకు విముక్తిని కలిగించిన ఉక్కుమనిషి స్వతంత్ర సమరయోధుడు నిరంతరం దేశ ప్రజల కోసం తపించిన భారత మాజీప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కి ముందుగా ధన్యవాదములు తెలియజేసుకుంటూ బుధవారం రోజు విమోచన దినం సందర్భంగా మియాపూర్ 108 డివిజన్ లోని ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ ప్రాంగణంలో రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాఘవేంద్రరావు, మాణిక్ రావు, విజయేంద్ర సింగ్ నాగులు, పట్టాభిరామ్ , గణేష్ ముదిరాజ్ శ్రీను,శివ ప్రసాద్,రత్న కుమార్ ,ప్రభాకర్,చందు, రాము,రాహుల్ ,రవీందర్ నాయక్, మోహన్ నాయక్, మన్యం,మియాపూర్ 108 డివిజన్ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి బసవ శివఎస్సీ ఉపాధ్యక్షులు కళ్లెం పకీర్, ఎస్సీ మోర్చా కోశాధికారి కొండపల్లి సమ్మయ్య, పత్తి మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి రామాలయంలో స్వామివారి తిరు కళ్యాణమహోత్సవంలో పాల్గొన్న బండి రమేశ్



**కూకట్‌పల్లి,ప్రజా స్వేచ్ఛ**
శ్రీ సీతారామచంద్రస్వామివారి తిరు కళ్యాణమహోత్సవం సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షుడు,కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పాల్గొన్నారు. స్వామివారికి బండి రమేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ బండి రమేశ్‌ను శాలువాతో సత్కరించింది.స్వామివారి కల్యాణంలో ఆలయ కమిటీ సభ్యులు మాధవరం శ్రీనివాస్ రావు దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోట్టిముక్కల వెంకటేశ్వర రావు, ఆలయ కమిటీ సభ్యులు మేకల సుదర్శన్,ఏ ఎం సి చైర్మన్ పుష్పరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు,కూకట్పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్,తూము సంతోష్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్,గాదె శివ చౌదరి,కృష్ణవేణి పాల్గొన్నారు.

# జ్యోతి ప్రజ్వల చేసి పోషణ్ మహ్ కార్యక్రమం ప్రారంభం






**మెట్ పల్లి ప్రజా స్వేచ్ఛ**
పోషణ్ మాహ్ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో జ్యోతి ప్రజలన చేసి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమం 17సెప్టెంబర్2025 నుండి16అక్టోబర్2025 వరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలో అబ్ధిదారుల సమక్షంలో అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ అనే కార్య క్రమం ద్వారా పిల్లలలో,మహిళలో పోషణ మరియు ఆరోగ్య ప్రయోజనాలు,తెల్పడం కొరకు ఇట్టి కార్యక్రమాలు నెల రోజుల పాటు నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పించడం కొరకు ఇట్టి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి ఎంపిడిఓ మహేశ్వర్ రెడ్డి,సి డి పి ఒ మణెమ్మ, సూపర్ వైజర్లు షమీమ్ సుల్తానా, ప్రతిభ, రెండు మండలాల అంగన్వాడి టీచర్లు,డిపిఏ ప్రశాంత్ డిఇఓ మానస పాల్గొన్నారు.

# పర్యావరణం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత


## -గుండాల పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభం
## -హాజరైన సిజిఆర్ సంస్థ ప్రతినిధులు





**గుండాల ప్రజా స్వేచ్ఛ**
పర్యావరణం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.చంద్రకళ అన్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ సహకారంతో పాఠశాల ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశారు. బుదవారం నాడు అట్టి పనులను సంస్థ ప్రతినిధి అసిస్టెంట్ డైరెక్టర్ అన్నమయ్య మరియు ఆదిత్య ఇన్ఫోసిస్ వారు హాజరై పనులను పరిశీలించి, విద్యార్థుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.చంద్రకళ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంస్థ చేసిన వాటర్ హార్వెస్టింగ్ ఫిట్, మెడిసినల్ ప్లాంటేషన్,కంపోస్ట్ పిట్, కిచెన్ గార్డెన్ పనుల ఉపయోగం,విధానం విద్యార్థులకి తెలియజేశారు. రానున్న కాలంలో మొక్కలు పెంచని యడల ఎంతో ప్రమాదం పొంచి ఉన్నదని, ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాల ప్రాంగణం,ఇంటి వద్ద, కుటుంబ చేత మిత్రులు, బంధువులకు తెలియజేసి వెల సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని అలా చేసినప్పుడే ప్రమాదం నుండి బయట పడవచ్చని అన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులు పర్యావరణం కలుషితం అయి ఎన్నో రోగలపాలు అవుతున్నమని,దాని నుండి బయటపడాల్సిన అవసరం ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఇంఛార్జి పి.నాగేష్,కో- ఆర్డినేటర్ బత్తుల గణేష్,ఫిజికల్ డైరెక్టర్ వి.కృష్ణవేణి,అధ్యాపకులు బాలరాజు,రామకృష్ణ,కె.రవి, అర్.భాగ్యలక్ష్మి, ఎం.కృష్ణయ్య, పి.ఝాన్సిరాణి, పి.రాణి, ఎండీ. నిజాం,జి.శిరీష, ఎం.గంగాభవానీ, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్ ప్రతినిధి ప్రజా స్వేచ్ఛ**
17 సెప్టెంబర్ 2025 విశ్వకర్మ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలో శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో భగవాన్ శ్రీ శ్రీ విశ్వకర్మ భగవాన్ పూజలు చేసుకుని విశ్వకర్మ భగవాన్ జెండానుఆవిష్కరించుకోవడం జరిగింది యావత్ తెలంగాణ రాష్ట్రబిడ్డలందరికీ,విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులకు,విరాట్ విశ్వకర్మ భగవాన్ భక్తులకు ఈ పవిత్ర యజ్ఞ మహోత్సవానికి హృదయపూర్వక శు భాకాంక్షలుతెలిపారుశ్రీ విశ్వకర్ముని దివ్య ఆశీర్వాదంతో మీ జీవితం సృష్టియుత విజయం, ఆనందం,అభివృద్ధితో నిండిపోవాలి.కొత్త ఆలోచనలు,కొత్త ఆశలు మన దేశ ప్రగతికి దోహదపడాలి,విశ్వకర్మ మహా శక్తి అనుగ్రహం ఇవ్వాలని కోరుతూపూజలు చేసి శ్రీ శ్రీ విశ్వకర్మ భగవాన్ జెండాను ఆవిష్కరించిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ ఈ కార్యక్రమంలో పెద్దలు మధుసూదనాచారి రాజమౌళి చారి చంద్రయ్య చారి ఆనందాచారి పద్మాచారి రాజేంద్ర చారి మధునాచారి సత్యనారాయణ చారి కృష్ణ చారి రామాచారి బ్రహ్మాచారి బాలకృష్ణ చారి వెంకటాచారి నరసింహ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# రాబోయే ముప్పు తప్పించే బాధ్యత మనదే

## ఆలేరు పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభించిన సిజిఆర్ సంస్థ ప్రతినిధులు






**ఆలేరు నియోజకవర్గ**
**ప్రజా స్వేచ్ఛ**
రాబోయే తరంలో వచ్చే ముప్పు నుండి తప్పించే బాధ్యత మనందరి మీద ఉన్నదని, పర్యావరణం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.మంజుల అన్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ సహకారంతో పాఠశాల ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశారు. బుదవారం నాడు అట్టి పనులను సంస్థ ప్రతినిధి అసిస్టెంట్ డైరెక్టర్ అన్నమయ్య మరియు ఆదిత్య ఇన్ఫోసిస్ వారు హాజరై పనులను పరిశీలించి, విద్యార్థుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.మంజుల అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంస్థ చేసిన వాటర్ హార్వెస్టింగ్ ఫిట్, మెడిసినల్ ప్లాంటేషన్, కంపోస్ట్ పిట్, కిచెన్ గార్డెన్ పనుల ఉపయోగం, విధానం విద్యార్థులకి తెలియజేశారు. రానున్న కాలంలో మొక్కలు పెంచని యడల ఎంతో ప్రమాదం పొంచి ఉన్నదని, ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాల ప్రాంగణం, ఇంటి వద్ద, కుటుంబ చేత మిత్రులు, బంధువులకు తెలియజేసి వెల సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని అలా చేసినప్పుడే ప్రమాదం నుండి బయట పడవచ్చని అన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులు పర్యావరణం కలుషితం అయి ఎన్నో రోగలపాలు అవుతున్నమని, దాని నుండి బయటపడాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఇంఛార్జి పి.నాగేష్, కో- ఆర్డినేటర్ బత్తుల గణేష్, సైన్స్ టీచర్ సైదులు,కానుగంటి శ్రీశైలం, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి వేడుకలలో పాల్గొన్న కంజర్ల కృష్ణమూర్తిచారి



**ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి**
బ్రహ్మ దేవుని కుమారుడు విశ్వము యొక్క ప్రధాన రూపశిల్పి సకల కళలకు ఆదిదేవుడు, అధిపతి విశ్వకర్మ భగవాన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి చారి బిహెచ్ఇఎల్ టౌన్షిప్ లోని శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయం లో జరిగిన విశ్వకర్మ జయంతి వేడుకలలో పాల్గొనడం జరిగింది, విద్యుత్ నగర్ ఎమ్ఐజి కాలనీలో శ్రీ గోవిందమాంబ,విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి పూజ మహోత్సవంలో పాల్గొని అన్న ప్రసాదం కొరకు 10,121 రూపాయలు ఇవ్వడం జరిగింది, లింగంపల్లి శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయం లో జరిగిన శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలలో పాల్గొనడం జరిగింది, తెల్లాపురంలో శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో శ్రీ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞమహోత్సవంలో పాల్గొనడం జరిగింది, గుల్మోహన్ పార్క్ లో విశ్వకర్మ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన విశ్వకర్మ పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, సంగారెడ్డి క్రాస్ రోడ్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం సంగారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ మద్విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవం లో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమాలలో సునంద కృష్ణమూర్తి, సాయి వెంకట హర్షరాజేందర్ చారి, వేలాది గా భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం



**జగిత్యాల జిల్లా ప్రజా స్వేచ్ఛ**
జగిత్యాల జిల్లా నూతన లారీ ఓనర్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. సభ్యులందరూ కలిసి ఏనుగంటి సామ్రాట్ జగిత్యాల జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు మొహమ్మద్ అన్వర్, ప్రధాన కార్యదర్శి బొమ్మల శంకర్, సహాయ కార్యదర్శి అంజాద్ ఖాన్, కోశాధికారి రాచకొండ శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు ఫరూక్, షైక్ వాజీద్ కొండ శ్రీనివాస్, మొహమ్మద్ ఫర్దోస్, మొహమ్మద్ రఫీక్ మోహన్ ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, మరియు మెట్ పల్లి లారీ ఓనర్స్ పాల్గొన్నారు.

# సుభాష్ నగర్ లో రక్తదాన శిబిరం

## ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు..



**కుబ్దుల్లాపూర్,** ప్రజా స్వేచ్ఛ
భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు ఎం ఎస్ వాసు ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు విజేందర్ రెడ్డి అధ్యక్షతన డివిజన్ సేవాపక్షం కన్వీనర్ సత్తిబాబు కో కన్వీనర్లు గిరిబాబు విఘ్నేశ్ ముదిరాజ్ వారితో కలిసి శుభాష్ నగర్ 130 డివిజన్ లో మన ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో అపురూప కాలనీ కాపు సంఘం భవనంలో రక్తదాన శిభిరం నిర్వహించడం జరిగింది. ముందుగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి జాతియ జెండా ఆవిష్కరించారు. అనంతరం సినీ హీరో జనసేన పార్టీ ప్రచార కార్యదర్శి ఆర్ కె నాయుడు కేక్ కట్ చేసి బ్లడ్ క్యాంప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎం పి శ్రీ ఈటెల రాజేందర్ విచ్చేసి రక్తదానం చేసిన దాతలను అభినంధించి చిరంజీవి చారిటేబుల్ ట్రస్ట్ వారు అందజేసిన సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, బిజెపి కంటెస్టెడ్ కార్పొరేటర్ కల్యాణి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి భరత్ సింహా రెడ్డి, ఉపాధ్యక్షుడు గరిగే శేఖర్ ముదిరాజ్, అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, ఎస్ ఆర్ నాయక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గోగినేని శ్రీనివాస్ రావుగారు కాపు సంఘం అధ్యక్షుడు పాలంకి రామకృష్ణరావు గారు కుంచె కృష్ణ మూర్తి కొట్టె నరేందర్, కొట్టె రవి సూరారెడ్డి, నాయకులు ఎం ఆర్ ఎస్ రాజు డివిజన్ మహిళా నాయకురాళ్లు దేవి, భారతీరెడ్డి, పుష్ప, శారద ప్రవీణగారు 131 డివిజన్ అధ్యక్షుడు రాజు భూత్ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా చక్రధర్ రత్నం, ప్రవీణ్ చైతన్య సుబ్బరాజు సురేష్ నాయుడు దిలీప్ సింగ్ మనోహర్ బబ్లు చందు రాహుల్ ఎం ఎస్ వాసు యువసేన నాయకులు మారుతి నాయుడు వేణు ఫణి శ్రీను అజయ్ కిరణ్ పాల్ రామ్ నాయుడు ప్రసాద్ రాజు జంగా తాతజీ ప్రసాద్ సి హెచ్ నాగరాజు చిన్న స్థానిక పెద్దలు పెద్ద ఎత్తున రక్తదాతలు బిజెపి నాయకులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండ మండల కేంద్రంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు...



**దోమకొండ-**
**ప్రజా స్వేచ్ఛ**
కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం మరియు, గ్రామపంచాయతీ కార్యాలయం నందు తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సిడిసి చైర్మన్ ఐరన్ నర్సయ్య మాట్లాడుతూ ఇంతవరకు ఏ ప్రభుత్వం సెప్టెంబర్ 17న అధికారికంగా విమోచన దినోత్సవం జరపలేదని.. సీఎం రేవంత్ రెడ్డి ధైర్యంగా సెప్టెంబర్ 17ను ప్రజా పాలన దినోత్సవం గా మార్చి అధికారికంగా కార్యక్రమములు జరపడం సంతోషకరమని తెలిపారు.ఆనాటి చరిత్ర కాలము గుర్తు చేస్తే జవహర్ లాల్ నెహ్రూ మొట్టమొదటి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించి రక్షణ మంత్రిగా ఉండి మన తెలంగాణ రాష్ట్రంలో విమోచన దినమును నవాబులు రజాకారులు వెళ్లిపోవడానికి కృషి చేసినారు ఆనాడు ఈ దేశ స్వతంత్రం కోసం గానీ, అన్ని రాష్ట్రాల భారత దేశంలో అక్కడక్కడ రాజుల పాలన ఉన్నదో దానికి రాజరిక పాలన విముక్తి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్ పట్టణ అధ్యక్షులు సీతార మధు ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, శంకర్ రెడ్డి, రాజేందర్, నాగారపు రాములు,కోట సదనందా మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూమి సమస్య గురించి ప్రెస్ క్లబ్ ని ఆశ్రయించిన రైతు

### న్యాయం చేస్తానన్న ఎమ్మార్వో




**గుర్రంపోడు ప్రజా స్వేచ్ఛ**
గుర్రంపూడ్ మండలంలోని ఆములూరు గ్రామానికి చెందిన వేముల లింగయ్య, చేపూరు శివారులో గల తన భూమి 1334 సర్వే నెంబర్ గల ఒక ఎకరం 25 గుంటలు తన భూమి మిస్సయిందని, ప్రెస్ క్లబ్ ని ఆశ్రయించగా, ప్రెస్ క్లబ్ సభ్యులు ఈ సమస్యపై ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లగా వివరాలు సేకరించి బాధితుడికి న్యాయం చేస్తానని ఎమ్మార్వో శ్రీనివాసులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ సభ్యులు మాట్లాడుతూ మండలంలోని సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చిన యెడల తగు న్యాయం చేస్తామని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శిగా సుంకి సందీప్ నియామకం



**/గోదావరిఖని:ప్రజా స్వేచ్ఛ**
జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య బీసీల జాతిపిత అని బీసీ విద్యార్థుల భవిష్యత్తుపై ఎన్నో ఉద్యమాలు చేసి ప్రభుత్వ పథకాలను బీసీలకు అందే విధంగా అమలు చేసిన ఘనత కృష్ణయ్య కే దక్కుతుందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సుంకి సందీప్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శిగా నియమించినందుకు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు టి.ఆర్ చందర్ కు ధన్యవాదాలు తెలుపుకుంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల అభివృద్ధికై పాటుపడతానని 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు గెలుపుకై పాటుపడతానని ప్రభుత్వం బీసీ కులాల అభివృద్ధికై పథకాలను ప్రవేశపెట్టాలని బడుగు బలహీన వర్గాలు ఏకం కావాలని బీసీ రాజ్యాధికారం కై పాటుపడతానని సందర్భంగా సుంకి సందీప్ అన్నారు.

## భూసమస్యలను త్వరితగతినపరిష్కరించాలి.

### అధికారులను ఆదేశించిన రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్.



**మెదక్ ప్రజా స్వేచ్ఛ**
బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హైదరాబాదు నుండి రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్ సాదా బైనామా పరిష్కారం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రభుత్వ భూముల పై అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. సాదా బైనామ కు సంబంధించి భూములు కొన్న వారికి, అమ్మిన వారికి నోటీస్ లు ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సాదా బైనామ రెగ్యులరైజ్ చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ... సాదా బై నామ లలో దరఖాస్తులు రాబోయే రోజుల్లో పూర్తి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని నివేదించారు. తదనుగుణంగా అధికారులకు అదేశాలిచ్చామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి పట్టేదారునికి భూ ఆధార్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్ట బోతున్నామని తెలియజేసారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏవో యూనస్ ఏడి సర్వే ల్యాండ్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్రంపోడ్ మండలంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**గుర్రంపోడు, ప్రజా స్వేచ్ఛ**
గుర్రంపోడ్ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాసులు,ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో విజయ్ భాస్కర్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై పసుపులేటి మధు జెండా ఆవిష్కరణ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వివిధ కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

## రామగుండంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు.

### కమిషనరేట్ ఆఫీస్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన సిపి.



**/గోదావరిఖని:ప్రజా స్వేచ్ఛ**
ప్రజాపాలన దినోత్సవ వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తెలంగాణ కోసం పోరాడి సెప్టెంబర్ 17న ప్రజాపాలనలోకి వచ్చిన రోజు అని, తెలంగాణ ప్రజలకు ఎంతో ముఖ్యమైన రోజు అన్నారు. ప్రజల పై జరిపే హింస పెరిగిపోవడం తో నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, కొమురం బీమ్ వంటి ఎంతోమంది పోరాటయోధులు పోరాటాలు సాగించరని వీటన్నిటి దృష్టిలో ఉంచుకొని అప్పటి ప్రధాని నెహ్రూ, ఉపప్రధాని హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ల చోరువతో జనరల్ చౌదరి అధ్వర్యంలో సైనిక చర్య జరిపి నిజాం ప్రాంతాన్ని భారత్ లో కలపడం జరిగిందని, ఇందులో సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్, ఆర్ఐ వామన మూర్తి, శ్రీనివాస్, మల్లేశం , గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూ టౌన్ సిఐ ప్రసాద్ రావు, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు ఎస్ఐ లు ఆర్ఎస్ఐ సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో బాధితులకు టార్పాలిన్ టాపర్ల పంపిణీ

### పాల్గొన్న మాజీ సర్పంచ్ నోముల సవిత శ్రీకాంత్,



**మెదక్ జిల్లా-**
**ప్రజా స్వేచ్ఛ**
మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలోని బిసి కాలనీకి చెందిన వారికి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి నివసిస్తున్న ఇండ్ల ను పరిశీలించి వాటిని దెబ్బతినడంతో ఉండడానికి ఇండ్లు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని మోహన్ నాయక్ కు వారి పరిస్థితి వివరించారు ఇట్టి విషయం తెలుసుకున్న మోహన్ నాయక్ పర్యటించి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ బుధవారం వారి గ్రామానికి చేరుకొని కొన్ని పూరి గుడిసెలను నివసిస్తున్న వారిని పరిస్థితి తెలుసుకొని.వారిని పరామర్శించి దగ్గరుండి టాపర్లను వేయించారు.ఈ కార్యక్రమంలో మోహన్ నాయక్ తో పాటు హవేలీ ఘనపూర్ మాజీ ఎంపిటిసి శ్రీకాంత్,ప్రతాప్ రెడ్డి, హవేలీ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ శ్రీనివాస్,లక్ష్మయ్య, భూమయ్య, కృష్ణ, శంకర్,దుర్గయ్య, శ్రీను,ఎర్ర శంకర్,ఎల్లం,శ్రావణ్,శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వనమాల షాపింగ్ మాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే సామెల్



**మోత్కూరు**
**ప్రజా స్వేచ్ఛ**
మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వనమాల షాపింగ్ మాల్ ని బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ స్వయంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ వినియోగదారుల కు తక్కువ ధరలో నాణ్యమైన వస్త్రాలు అందించాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే సామెల్ కి షాపింగ్ మాల్ యాజమాన్యం బొకే అందజేసి,శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ నిర్వాహకులు వనమాల సతీష్,ఇమ్మడి రోహిత్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనరసింహ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు,సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఏ పి ఐ డి సి మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి,మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగొని రామచంద్రు,మున్సిపల్ మాజీ చైర్మన్ గుర్రం కవిత,మాజీ వైస్ ఛైర్మన్ వెంకటయ్య,మార్కెట్ డైరెక్టర్లు ,మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం జెండా ఆవిష్కరణ



**మహాముత్తారం,ప్రజా స్వేచ్ఛ**
మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ సోమశాంత కుమార్ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు లింగమల్ల చిన్న రాజయ్య, అజ్మీర సుజాత, వేల్పుల సమ్మక్క, సీఈఓ మార్క శ్రీధర్, రైతులు, హమాలీలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బిజినెస్

## ఆర్ఎస్ బ్రదర్స్‌లో ప్రత్యేక పండుగ ఆఫర్లు

హైదరాబాద్,
: రిటైల్ షాపింగ్‌లో తనదైన ముద్ర వేసుకున్న ఆర్ఎస్ బ్రదర్స్ ప్రస్తుత పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని 'దసరా బ్లాక్‌బస్టర్ స్పాట్ గిఫ్ట్' పేరుతో ప్రత్యేక ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. రూ.2 వేల విలువ చేసే ప్రతీ కొనుగోలుపై విశేషమైన కానుకలు అందిస్తున్నది. కొద్ది రోజులు మాత్రమే అందుబాటులో ఉండనున్న ఈ ఆఫర్ కింద రూ.4,495 విలువైన స్వర్ణ పట్టుచీరను కొనుగోలు చేసిన వారికి రూ.45 లకే మరో చీరను కానుకగా అందిస్తున్నది. అలాగే రూ.4,995 విలువైన పట్టు చీరను కొన్నవారికి మిక్సీగ్రైండర్‌ను ఉచితంగా ఆఫర్ చేస్తున్నది.

## పావుశాతం వడ్డీరేట్లను తగ్గించిన ఫెడ్ రిజర్వ్




న్యూయార్క్,
అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఎట్టకేలకు వడ్డీరేట్లను తగ్గించింది. 9 నెలల తర్వాత అంచనాలకు తగ్గట్టుగానే బుధవారం కీలక వడ్డీరేటుకు పావు శాతం (25 బేసిస్ పాయింట్లు) కోత పెట్టింది. ఈ ఏడాదిలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాగా, తాజా నిర్ణయంతో ప్రస్తుతం వడ్డీరేట్ల శ్రేణి 4-4.25 శాతంగా ఉన్నది. ఇక అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎన్నిసార్లు వడ్డీరేట్లను తగ్గించాలని సూచించినా ద్రవ్యోల్బణం, ప్రతీకార సుంకాల నేపథ్యంలో ఫెడ్ మాత్రం పట్టించుకోలేదు. అయితే ఈసారి మెజారిటీ సభ్యులు తగ్గింపునకే ఓటేశారు. ఇదిలావుంటే ఈ ఏడాది మరో రెండుసార్లు వడ్డీరేట్లను ఫెడ్ తగ్గించే వీలుందన్న అంచనాలున్నాయి.

# తగ్గిన పసిడి ధర

**హమ్మయ్యా..! దిగివస్తున్న బంగారం ధరలు.. హైదరాబాద్‌లో ధరలు ఇలా..!**



ఇటీవల బంగారం ధరలు కొనుగోలుదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ధరలు పెరుగుతూ వస్తున్నాయి. ఈ క్రమంలో రోజురోజుకు సరికొత్త గరిష్టాలను చేరాయి. తాజాగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ నిర్ణయం ప్రకటనకు ముందు బంగారం ధరలు ఆల్‌టైమ్ హై నుంచి పతనమయ్యాయి. బుధవారం ఢిల్లీలో ధరలు భారీగా తగ్గాయి. 24 క్యారెట్ల గోల్డ్‌పై రూ.1300 తగ్గి.. తులం ధర రూ.1,13,800కి తగ్గిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. అదే సమయంలో 22 క్యారెట్ల పసిడి ధర సైతం రూ.1300 తగ్గి తులం ధర రూ.1,13,300కి తగ్గింది. అమెరికా సెంట్రల్ బ్యాంక్, ఫెడరల్ రిజర్వ్ ఎంపీసీ సమావేశమైంది. సమావేశం ఫెడ్ పాలసీ నిర్ణయం ప్రకటించే ముందు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఫెడరల్ రిజర్వ్ నిర్ణయం వెలువడక ముందు రిస్క్ తీసుకునేందుకు పెట్టుబడిదారులు వెనుకాడినట్లుగా మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. వడ్డీ రేట్ల తగ్గింపు విషయంలో స్పష్టమైన రోడ్‌మ్యాప్ లేకుండా ఏదైనా తటస్థ వైఖరితో బులియన్ మార్కెట్‌లో కొంతశాతం పాయింట్లు తగ్గుదలకు దారి తీసే అవకాశం ఉందని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది తెలిపారు. అదే సమయంలో వెండి ధరలు సైతం భారీగానే తగ్గాయి. బుధవారం వెండి రూ.1,670 తగ్గి.. కిలోకు రూ.1,31,200కి పడిపోయింది. గత సెషన్‌లో రూ.570 పెరిగి కిలోకు రూ.1,32,870 చేరి సరికొత్త రికార్డు గరిష్టాన్ని తాగిన విషయం తెలిసిందే. మరో వైపు ప్రపంచవ్యాప్తంగా బంగారం, వెండి ధరలు పడిపోయాయి. యూఎస్ ఫెడ్ రిజర్వ్ ప్రకటనకు ముందు పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యవహరించారని మార్కెట్ వర్గాలు తెలిపాయి. స్పాట్ గోల్డ్ ఔన్సుకు దాదాపు 1 శాతం తగ్గి 3,664.82 డాలర్లకు చేరుకుంది. వెండి కూడా బుధవారం దాదాపు మూడు శాతం తగ్గి ఔన్సుకు 41.38కి డాలర్లకు చేరింది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.1,11,710 ఉండగా , 22 క్యారెట్ల పసిడి రూ.1,02,400 పలుకుతున్నది. కిలో వెండి రూ.1.42లక్షల వద్ద ట్రేడవుతున్నది.

# అమెరికన్ డాలర్ బలహీనం.. రూపాయికి బలం




అమెరికన్ డాలర్ తో పోలిస్తే ఇండియన్ రూపీ బుధవారం నాటి ట్రేడింగ్‌లో భారీగా లాభపడింది. భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు పునఃప్రారంభం కానుండటంతో మార్కెట్‌లో సానుకూల వాతావరణం ఏర్పడింది. అంతర్జాతీయంగా డాలర్ బలహీనపడటం కూడా రూపాయికి కలిసొచ్చింది. దాంతో రూపాయి మారకం విలువ గత రెండు వారాల్లో తొలిసారి 88 మార్కు కంటే దిగువకు చేరింది. ఇవాళ ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో రూపాయి 0.23 పైసలు బలపడి 87.82 వద్ద కొనసాగింది. క్రితం రోజు ట్రేడింగ్‌లో రూపాయి 0.7 పైసలు లాభపడి 88.09 వద్ద ముగిసింది. ఈ రోజు అంతకంటే మెరుగైన ప్రదర్శన కనబరిచింది. కాగా రూపాయి బలపడటానికి అంతర్జాతీయ పరిణామాలు కూడా తోడయ్యాయి. అమెరికా ఆర్థికవ్యవస్థ మాంద్యం అంచున ఉందని వస్తున్న వార్తలతో డాలర్ ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడికి గురైంది. ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ప్రధాన ఆర్థికవేత్త మార్క్ జాండీ ఇదే విషయాన్ని స్పష్టంచేశారు. అమెరికాలో ఉద్యోగాలు, ఉత్పాదకత, వ్యయాలకు సంబంధించిన డేటాను బట్టిచూస్తే ఆ దేశం మాంద్యం ముంగిట ఉందని జాండీ చెప్పారు. దాంతో సానుకూల పరిణామాలు ఉన్నప్పటికీ ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకోబోయే నిర్ణయం కోసం మార్కెట్ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుల ప్రవాహంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. కాగా విశ్లేషకుల అంచనా ప్రకారం.. రూపాయికి 88.20 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. ఒకవేళ రూపాయి 87.90 స్థాయిని దాటి బలపడితే.. 87.50 లేదా 87.20 స్థాయులకు కూడా చేరే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. మరోవైపు డాలర్ ఇండెక్స్ 0.11 శాతం పెరిగి 96.73 వద్ద ఉండగా.. బ్రెంట్ ముడిచమురు ఫ్యూచర్స్ ట్రేడ్‌లో 0.20 శాతం తగ్గి బ్యారెల్‌కు 68.33 డాలర్ల వద్ద కొనసాగుతున్నది.

# వరల్డ్ నెంబర్ వన్ బౌలర్‌గా వరుణ్ చక్రవర్తి..!

**ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా హవా..!**

టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కెరియర్‌లో తొలిసారిగా కెరియర్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించాడు. ఐసీసీ బెస్ట్ నెంబర్ వన్‌గా బౌలర్‌గా నిలిచాడు. ఐసీసీ బుధవారం టీ20 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ ఘనత సాధించిన మూడో భారతీయుడిగా నిలిచాడు. ర్యాంకింగ్స్‌లో ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా, లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ మూడు స్థానాలను ఎగబాకారు. వరుణ్ గతేడాది ఫిబ్రవరిలో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో రెండో స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. మార్చి నుంచి అగ్రస్థానంలో ఉన్న న్యూజిలాండ్‌కు బౌలర్ జాకబ్ డఫీని అధిగమించి నెంబర్ వన్‌గా నిలిచాడు. తాజాగా యూఏఈ వేదికగా జరుగుతున్న ఆసియా కప్‌లో అద్భుత ప్రదర్శన చేసి బౌలర్ల ర్యాంకింగ్‌లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. వరుణ్ చక్రవర్తి స్థిరమైన ఫామ్‌ను కొనసాగిస్తూ టీ20ల్లో నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచాడని ఐసీసీ ఒక ప్రకటనలో తెలిపింది. అదే సమయంలో ఎడమచేతి




వాటం స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ 16 స్థానాలు ఎగబాకి 23వ స్థానానికి చేరుకున్నారు. స్పిన్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ ఒక స్థానం మెరుగుపరుచుకొని 12వ స్థానానికి చేరుకున్నాడు. బుమ్రా 40వ స్థానానికి చేరుకున్నాడు. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో హార్దిక్ పాండ్యా అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. టీమిండియా బ్యాటర్ అభిషేక్ శర్మ తన ర్యాంకులు పదిలం చేసుకున్నాడు. యూఏఈపై 16 బంతుల్లో 30 పరుగులు, పాక్‌పై 13 బంతుల్లోనే 31 పరుగులు చేసి కెరియర్‌లోనే అత్యధికంగా 884 రేటింగ్ పాయింట్లతో నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా కొనసాగుతున్నాడు. టీమిండియా టీ20 వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగు స్థానాలు మెరుగుపరుచుకొని 39వ స్థానానికి చేరాడు. అయితే, తిలక్ వర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ర్యాంకులు దిగజారాయి. తిలక్ రెండుస్థానాలు దిగజారి నాలుగో స్థానానికి, సూర్యకుమార్ ఒక స్థానం దిగజారి ఏడో ర్యాంకుకు చేరాడు. ఆసియా కప్ జట్టులో చోటు దక్కని యశస్వి జైస్వాల్ సైతం రెండు స్థానాలు దిగజారి 13వ స్థానికి చేరుకున్నాడరు. మాంచెస్టర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టీ20లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిన తర్వాత ఇంగ్లాండ్ ఓపెనింగ్ జోడీ ఫిల్ సాల్ట్, జోస్ బట్లర్ వరుసగా ఒక స్థానం ఎగబాకి రెండు, మూడు స్థానాలకు చేరారు.

# : ఫైనల్లో గెలిస్తే.. ట్రోఫీ తీసుకోం.. వార్నింగ్ ఇచ్చిన సూర్యకుమార్ !

దుబాయ్
ఏషియన్ క్రికెట్ కౌన్సిల్‌కు భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఇండియా ఫైనల్లో గెలిస్తే, అప్పుడు ట్రోఫీ ప్రజెంటేషన్ సమయంలో పీసీబీ చీఫ్ మోషిన్ నఖ్వీ ఉంటే, ఆ ట్రోఫీని అందుకోబోమని సూర్యకుమార్ అల్టిమేటం జారీ చేసినట్లు ఓ మీడియా కథనం ద్వారా తెలుస్తోంది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో పాక్ క్రికెటర్లకు టీమిండియా ప్లేయర్లు షేక్‌హ్యాండ్ ఇవ్వకపోవడం వివాదానికి దారి తీసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే భారత కెప్టెన్ సూర్య తన మరో అభిప్రాయాన్ని కూడా వ్యక్తం చేసినట్లు భావిస్తున్నారు. ఆదివారం జరిగిన షేక్‌హ్యాండ్ వివాదం తర్వాత పీసీబీ పెట్టిన షరతుల్లో కొన్నింటిని ఐసీసీ అంగీకరించినట్లు తెలుస్తోంది. భారత క్రికెటర్లు




కూడా ఏషియన్ క్రికెట్ కౌన్సిల్‌కు కొన్ని షరతులు పెట్టారు. పాక్ అభ్యర్థన మేరకు మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ తొలగింపు విషయంలో ఐసీసీ తన ఆమోదాన్ని వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అతని స్థానంలో రిచీ రిచర్డ్‌సన్‌ను రిఫరీగా తీసుకునే అవకాశాలు ఉన్నాయి. పాక్, యూఏఈ మధ్య జరిగే మ్యాచ్‌కు రిచర్డ్‌సన్ రిఫరీ బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. పీసీబీ చీఫ్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని అందుకోవడానికి ఇండియా ఆసక్తికరంగా లేదని కెప్టెన్ సూర్య ఏసీసీకి చెప్పినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఫైనల్లో ఇండియా గెలిస్తే, తాము నఖ్వీ నుంచి ట్రోఫీ అందుకోమని సూర్య అన్నాడు.

# స్పోర్ట్స్

## వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లోకి నీరజ్ చోప్రా




టోక్యో
జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా .. జపాన్‌లోని టోక్యోలో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ఫైనల్లోకి ప్రవేశించాడు. ఇవాళ తొలి ప్రయత్నంలోనే నీరజ్ చోప్రా క్వాలిఫయింగ్ మార్క్ దాటేశాడు. అతను జావెలిన్‌ను 84.85 మీటర్ల దూరం విసిరాడు. అయితే ఈ టోర్నీలో ఆటోమెటిక్ క్వాలిఫయింగ్ మార్క్ 84.50 మీటర్లు లేదా అతని గ్రూపులో బెస్ట్ 12 మంది త్రోయర్లు ఫైనల్‌కు ప్రవేశిస్తారు. కానీ ఒలింపిక్ చాంపియన్ నీరజ్ మాత్రం తన ఫస్ట్ అటెంప్ట్‌లోనే క్వాలిఫయింగ్ మార్క్ దాటేసి ఫైనల్లో తన బెర్త్‌ను సొంతం చేసుకున్నాడు. టోక్యో ఈవెంట్‌లో ఇవాళ నీరజ్ తన పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించాడు. పారిస్ ఒలింపిక్స్ సమయంలో కూడా నీరజ్ తొలి ప్రయత్నంలోనే క్వాలిఫై అయి ఫైనల్లోకి ప్రవేశించిన విషయం తెలిసిందే. వరల్డ్ ఛాంపియన్, జర్మనీ త్రోయర్ జులియన్ వెబర్ తన రెండో ప్రయత్నంలో క్వాలిఫయింగ్ మార్క్ దాటి ఫైనల్లోకి ప్రవేశించాడు. అతను రెండో ప్రయత్నంలో తన జావెలిన్‌ను 87.21 మీటర్ల దూరం విసిరాడు.

# క్రిష్ 4'లో రష్మిక మందన్నా..

## బీ-టౌన్‌లో వైరల్ అవుతున్న క్రేజీ న్యూస్!


బాలీవుడ్ స్టార్ నటుడు హృతిక్ రోషన్ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం క్రిష్ 4. ఈ సినిమాతోనే హృతిక్ రోషన్ మెగాఫోన్ పడుతున్నాడు. హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ హీరో చిత్రం క్రిష్ ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పటివరకు హాలీవుడ్ సూపర్ హీరోలు మాత్రమే తెలిసిన ప్రేక్షకులకు ఇండియన్ సూపర్ హీరోగా హృతిక్ రోషన్ అలరించాడు. కోయి మిల్ గయా, క్రిష్, క్రిష్ 3 సినిమాలు రాగా బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇప్పుడు ఇదే ఫ్రాంచైజీ నుంచి క్రిష్ 4 రాబోతుంది. మొదటి మూడు పార్టులకు హృతిక్ రోషన్ తండ్రి రాకేష్ రోషన్ దర్శకత్వం వహించగా.. తాజాగా వచ్చే క్రిష్ 4కి హృతిక్ దర్శకత్వం వహిస్తున్నాడు. దాదాపు రూ.700 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో కథానాయికకు సంబంధించి ఒక క్రేజీ వార్త బీ టౌన్‌లో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలో కథానాయికగా రష్మిక మందన్నా నటించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. అయితే, ఇది ఇంకా అధికారికంగా ధృవీకరించబడలేదు.కొన్ని బాలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం, క్రిష్ 4 టీమ్ రష్మికను ఒక కీలక పాత్ర కోసం సంప్రదించిందని ఆమె కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. గతంలో 'క్రిష్' ఫ్రాంచైజీలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటించారు. అయితే ఈసారి మేకర్స్ కొత్త హీరోయిన్ కోసం చూస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగానే రష్మిక పేరు వినిపిస్తుంది.






# ఓటీటీలోకి రాబోతున్న హాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'సిన్నర్స్'..

## స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!




హాలీవుడ్ బ్లాక్ బస్టర్ హారర్ చిత్రం 'సిన్నర్స్' ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో ఈ చిత్రం సెప్టెంబర్ 18 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియో మరియు బుక్‌మైషో స్ట్రీమ్‌లో అద్దెకు అందుబాటులో ఉన్నప్పటికీ తాజాగా జియోలో ఉచితంగా అందుబాటులోకి రాబోతుంది.హాలీవుడ్ నటుడు మైఖేల్ బి. జోర్డాన్ ఈ సినిమాలో ప్రధాన పాత్రలో నటించగా.. హైలీ స్టెయిన్‌ఫీల్డ్, మైల్స్ క్యాటన్, జాక్ ఓ'కొన్నెల్, జేమీ లాసన్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు ర్యాన్ కూగ్లర్ దర్శకత్వం వహించగా.. లుడ్విగ్ గోరాన్సన్ సంగీతం అందించాడు. ఏప్రిల్ 18, 2025న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా $350 మిలియన్లకు పైగా వసూలు చేసింది. అయితే చాలా రోజులుగా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ఊరిస్తున్న ఈ చిత్రం ఎట్టకేలకు ఓటీటీ స్ట్రీమింగ్ తేదీని అనౌన్స్ చేసింది. జియో హాట్‌స్టార్‌లో రేపటినుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా ఇద్దరు కవల సోదరుల చుట్టూ తిరుగుతుంది. స్మోక్, స్టాక్ అనే కవల సోదరులు తమ సొంత పట్టణానికి తిరిగి వచ్చిన అనంతరం అక్కడ జరిగిన పరిణామలు ఏంటి అనేది ఈ సినిమా కథ.

# మిరాయ్ దూకుడు..

## ఐదు రోజుల్లో వంద కోట్ల క్లబ్‌లోకి..!

యంగ్ హీరో తేజ సజ్జా నటించిన 'మిరాయ్' సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుత విజయాన్ని నమోదు చేస్తూ, 100 కోట్ల గ్రాస్ మార్కును దాటేసింది. విడుదలైన 5 రోజులలోపే ఈ రికార్డును అందుకోవడం చిత్ర పరిశ్రమను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఫాంటసీ, యాక్షన్, సూపర్ హీరో జానర్‌ల మేళవింపుతో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. విడుదలైన ప్రతి రోజు నుండి హౌస్‌ఫుల్ షోస్‌తో నడుస్తున్న ఈ చిత్రం 5 రోజుల్లో వంద కోట్ల గ్రాస్ వసూళు సాధించడం విశేషం. అమెరికా బాక్సాఫీస్ వద్ద $2 మిలియన్ మార్క్‌ను క్రాస్ చేసింది. ఇండియాలో మంగళవారం ఒక్కరోజే లక్షకుపైగా టికెట్ల అమ్మకం జరిగింది.'హనుమాన్' బ్లాక్‌బస్టర్ తర్వాత తేజ సజ్జా మరోసారి తన సత్తా చాటాడు. స్టార్ హీరోలు మాత్రమే సాధించగల స్థాయిలో వసూళ్లను సాధిస్తూ అదరగొడుతున్నాడు. కంటెంట్ సెలెక్షన్, కమిట్‌మెంట్‌కి తగిన ప్రతిఫలం అందుకుంటున్నాడు. మిరాయ్ విజయానికి మూల కారణాలుగా దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని అందించిన విజువల్ ట్రీట్, నిర్మాత టి.జి. విశ్వ ప్రసాద్ భారీ నిర్మాణ విలువలు, తేజ సజ్జా డెడికేషన్, అదిరిపోయే పెర్ఫార్మెన్స్, మనోజ్ మంచు విలన్ పాత్రలో పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్ ముఖ్య కారణాలుగా చెప్పవచ్చు. తేజ-మనోజ్ మధ్య యాక్షన్ సీన్‌లు సినిమాకు అదనపు బలాన్ని చేకూర్చాయి. ఈ కాంబినేషన్ యువతను విశేషంగా ఆకట్టుకుంటోంది. మిరాయ్‌లోని ఫాంటసీ ఎలిమెంట్స్, విజువల్స్ పాన్ ఇండియా ప్రేక్షకులకు కనుల విందుగా మారాయి. సాధారణంగా 100 కోట్లు సాధించడం స్టార్ హీరోలకు మాత్రమే సాధ్యమని భావించే కాలంలో, తేజ సజ్జా లాంటి యువ హీరో ఈ రికార్డు నెలకొల్పడం ప్రత్యేకంగా నిలుస్తోంది. ఇది తెలుగు సినిమాకే గర్వకారణమని వారు చెబుతున్నారు. ఇప్పటికే 100 కోట్ల క్లబ్‌లో చేరిన 'మిరాయ్', రాబోయే రోజుల్లో 200 కోట్ల వసూళ్ల దిశగా దూసుకెళ్లే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ సినిమా విజయంతో తేజ సజ్జా తనకంటూ ప్రత్యేకమైన సూపర్ హీరో ఇమేజ్‌ను పాన్ ఇండియా స్థాయిలో ఏర్పర్చుకున్నాడు. మొత్తంగా, 'మిరాయ్' విజయం తెలుగు సినిమా స్థాయిని మరింత పెంచింది అని చెప్పవచ్చు. అంతేకాకుండా తేజ సజ్జా నేమ్ ఇప్పుడు కంటెంట్ విత్ కమర్షియల్ సక్సెస్‌కి మారుపేరుగా మారుతోంది.



# శ్రియా వల్లనే కలసి వచ్చిందన్న తేజసజ్జా

## వందకోట్ల క్లబ్‌లో చేరిన మిరాయ్ మూవీ

యంగ్ హీరో తేజ సజ్జా నటి శ్రియా శరణ్‌పై ప్రశంసలు కురిపించారు. తనది ఈ సినిమాలో అమ్మ పాత్ర కాదు.. ఈ కథకు అమ్మ పాత్ర అని అన్నారు. ఆమె వల్లే ఈ సినిమాకు లక్ కలిసొచ్చిందన్నారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో ఆయన హీరోగా నటించిన చిత్రం 'మిరాయ్'. రితికా నాయక్ కథానాయిక. మంచు మనోజ్ కీలక పాత్ర పోషించారు. ఇటీ-వల విడులైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సందర్భంగా విజయవాడ పున్నమి ఘాట్‌లో నిర్వహించిన విజయోత్సవాల్లో తేజ సజ్జా మాట్లాడారు. తేజ సజ్జా, మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మిరాయ్' విజయాన్ని అందుకుంది. ఈ సినిమా సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాగా.. తొలిరోజు రూ.20 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఐదు రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. తమ సినిమా రూ.100 కోట్లు- సాధించడంపై తేజ సజ్జా, మంచు మనోజ్ ఆనందం వ్యక్తం చేస్తూ పోస్ట్‌లు పెట్టారు. ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా ఈ సినిమా సక్సెస్ మీట్‌ను విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ప్రేక్షకులంతా కుటుంబంతో కలిసి సినిమా చూడాలన్న ఉద్దేశంతోనే దీని టికెట్ ధరలు కూడా పెంచలేదని నిర్మాత తెలిపారు. ఈ విజయం తర్వాత తనలో మరింత బాధ్యత పెరిగినట్లు- తేజ చెప్పారు. ఈ సినిమా దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. దీని సీక్వెల్‌లో నిధి అగర్వాల్ స్పెషల్ సాంగ్ ఉంటు-ందని తెలిపారు. నిధితో ఓ ప్రత్యేక పాట చిత్రీకరించామని.. మొదటి పార్ట్‌లో వాడలేకపోయామన్నారు.. సెకండ్ పార్ట్ కోసం కొన్ని ఐడియాలు సిద్ధంగా ఉన్నట్లు- చెప్పారు.

# గోల్డెన్ కలర్ చీరలో గార్జియస్‌గా దివ్య భారతి..

## కవితలు రాస్తున్న కుర్రాళ్ళు



బ్యాచిలర్ సినిమాతో కన్నడ సినీరంగంలోకి అడుగుపెట్టింది దివ్యభారతి. మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇక ఇందులో రొమాంటిక్ సీన్లతో రెచ్చిపోయి నటించింది. దాంతో ఈ ముద్దుగుమ్మకు విపరీతమైన క్రేజ్ ఉంటుంది. తొలి సినిమాతోనే ఈ అమ్మడు కుర్రాళ్ళ డ్రీయం గర్ల్ గా మారిపోయింది. బ్యాచిలర్ చిత్రంలో సుబ్బలక్ష్మి పాత్రకు తన నటనతో ప్రాణం పోసింది. ఇందులో జీవీ ప్రకాష్ హీరోగా నటించాడు. ఆ తర్వాత కన్నడలో పలు చిత్రాల్లో నటించింది ఈ అమ్మడు.1992 జనవరి 28న కోయంబత్తూరులో జన్మించింది దివ్యభారతి. బ్యాచిలర్ మూవీ తర్వాత జర్నీ అనే వెబ్ సిరీస్ చేసింది. ఇక ఇప్పుడు తమిళ, తెలుగు భాషల్లో కలిపి ఏకంగా ఐదు సినిమాలు లైన్‌లో పెట్టింది. ఆచితూచి సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది.సుడిగాలి సుధీర్ హీరోగా తెరకెక్కుతున్న 'G.O.A.T -Greatest Of All Time' అనే చిత్రంతో దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమాతోనే ఆమె తెలుగు తెరకు పరిచయం కాబోతుంది. కానీ ఈ సినిమా షూటింగ్ దశలోనే ఉంది. ఈ సినిమా రిలీజ్ ఎప్పుడనేది ఇంకా అనౌన్స్ చేయలేదు.అలాగే తమిళంలో ఇటీవలే విజయ్ సేతుపతి నటించిన మహారాజా చిత్రంతో సూపర్ హిట్ అందుకుంది. ఈ బ్యూటీ ఇప్పుడు చేతినిండా సినిమాలతో బిజీగా ఉంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492